
ఆంధ్రజ్యోతి
20
www.andhrajyothy.com
నిజామాబాద్
ANDHRAJYOTHY



శుక్రవారం 11 ఆగస్టు 2017





ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం కేసీఆర్



బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్

పునాది పడింది

సస్యశ్యామలం చేస్తా..

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు తెలంగాణ ఉద్యమానికి ఊతం ఇచ్చింది.. ప్రాజెక్టు దుస్థితి చూసే ఉద్యమం చేపట్టాను.. జిల్లాలోని మోతె నా ఉద్యమానికి మద్దతు ఇచ్చింది.. తెలంగాణ సాధించే సహకారాన్ని అందించింది.. నెహ్రూ హయాంలో మొదలై.. ఇందిరాగాంధీ హయాంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు.. 54 ఏళ్లు అయినా ఇప్పటికీ స్టేజ్-1కు పూర్తిస్థాయిలో నీళ్లు అందించడం లేదు.. అలాంటి ఈ ప్రాజెక్టుకు పూర్వవైభవం తెచ్చేందుకే 'పునరుజ్జీవ' పథకంను చేపట్టాను' అని సీఎం కేసీఆర్ అన్నారు. గురువారం రూ.2వేల కోట్ల వ్యయంతో చేపట్టిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన చేసిన అనంతరం సీఎం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. కాళేశ్వరం నీటితో జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేస్తానని సీఎం భరోసా ఇచ్చారు. వచ్చే ఏడాది జూలై నాటికి పథకం పనులు పూర్తిచేయడంతో పాటు కాళేశ్వరం ద్వారా నీళ్లు అందిస్తానన్నారు. నాడు తెలంగాణను పట్టించుకోని నేతలే నేడు ప్రాజెక్టులపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. రైతాంగం ప్రభుత్వం చేస్తున్న పనులకు మద్దతు ఇవ్వాలన్నారు. ప్రాజెక్టులను అడ్డుకుంటున్న కాంగ్రెస్ నేతలను నిలదీయాలని సీఎం రైతులకు పిలుపునిచ్చారు.

(ఆంధ్రజ్యోతి, నిజామాబాద్)

- శ్రీరాంసాగర్ ప్రాజెక్టే తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చింది
- మోతె.. పోరుబాటకు మద్దతు ఇచ్చింది
- జిల్లా ప్రజల సహకారం మరువలేను
- కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో జిల్లా సాగునీటి కష్టాలు తీరుస్తా
- ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం
- సభ సక్సెస్‌తో ఊపిరి పీల్చుకున్న పార్టీ నాయకులు, అధికారులు

లోపలి పేజీల్లో...

శంకుస్థాపన అనంతరం బస్సులో నుంచి శ్రీరాంసాగర్ జలాశయాన్ని పరిశీలిస్తున్న సీఎం కేసీఆర్





సభకు హాజరైన మహిళలు

స్వచ్ఛత దిశగా అడుగులు..

కామారెడ్డి, నిజామాబాద్ ఉభయ జిల్లాలు స్వచ్ఛత దిశగా అడుగులు వేస్తున్నాయి. శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణంలో ఇరు జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం ర్యాంకులు ప్రకటించింది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ఉమ్మడి జిల్లాలు ముందంజలో ఉన్నట్లు కేంద్రం నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. జాతీయ స్థాయితో పాటు రాష్ట్ర స్థాయిలోనూ ఇరు జిల్లాలకు ర్యాంకులు వచ్చాయి. రాష్ట్ర స్థాయిలో ఇరు జిల్లాలు టాప్ 10లో నిలవడం గమనార్హం..



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం బ్రహ్మాజివాడిలో గ్రామస్థులు నిర్మించుకున్న మరుగుదొడ్లు

- మరుగుదొడ్ల నిర్మాణంలో ముందంజలో ఉభయ జిల్లాలు
- ఇరు జిల్లాలకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు
- రాష్ట్ర స్థాయిలో టాప్-10లో నిలిచిన జిల్లాలు
- 6వ స్థానంలో నిజామాబాద్.. 7వ స్థానంలో కామారెడ్డి
- జాతీయ స్థాయిలో 220, 227వ స్థానాలు కైవసం

...వివరాలు 8వ పేజీలో

ముఖ్యమంత్రి సభకు
భారీగా తరలివచ్చిన జనం

పోచంపాడ్‌లో ట్రాఫిక్ జామ్
క్రమబద్ధీకరించిన హోంమంత్రి నాయిని

సభకు రాకుండానే వెనుదిరిగిన కేటీఆర్

అంకాపూర్ వద్ద రోడ్డు ప్రమాదం
వర్నికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త మృతి

వివరాలు లోపలి పేజీల్లో...

ఇంటర్వ్యూ

దేవాలయాల అభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళికతో ప్రత్యేక కృషి

టి.సోమయ్య, దేవాదాయ ధర్మా దాయశాఖ సహాయ కమిషనర్



దేవాదాయశాఖ పరిధిలోని దేవాలయాలతో పాటు సర్వశ్రేయోనిధి కింద దేవాలయాల అభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. పలు దేవాలయాల అభివృద్ధి కోసం నిధుల ప్రతిపాదనను పంపాం. నిధులు మంజూరు కాగానే ఆలయాలను అభివృద్ధి చేస్తామని దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్ టి.సోమయ్య 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : ఉభయ జిల్లాల్లో దేవాదాయశాఖ పరిధిలో ఎన్ని దేవాలయాలు ఉన్నాయి?

సహాయ కమిషనర్: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 1356 దేవాలయాలు దేవాదాయశాఖ పరిధిలో ఉన్నాయి. అందులో 11దేవాలయాలు 6-బి, దేవాలయాలు కాగా, మిగతావి 6-సి పరిధిలో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: 6-ఎ దేవాలయాలుగా ఏవైనా ప్రతిపాదనలు పంపారా?

సహాయ కమిషనర్: జిల్లాలో 6-ఎ దేవాలయాలు ప్రస్తుతానికి లేవు. రూ.25 లక్షల పై ఆదాయం ఉన్న ఆలయాలను 6-ఏ దేవాలయాలుగా పరిగణిస్తారు. మూడు సంవత్సరాల వార్షిక ఆదాయం రూ.25లక్షల పైన ఉంటే ఆ దేవాలయాలను 6-ఏ దేవాలయాలుగా దేవాదాయశాఖ గుర్తిస్తుంది. జిల్లా నుంచి 5 దేవాలయాలను 6-ఎ దేవాలయాలుగా గుర్తించాలని ప్రతిపాదనలు పంపాం. నీలకంఠేశ్వర ఆలయం, భిక్కనూర్ సిద్ధిరామేశ్వర ఆలయం మాధవనగర్ సాయిబాబా దేవాలయం, కాళభైరవ స్వామి, చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : దూపదీప నైవేద్యం కింద ఎన్ని దేవాలయాలు ఉన్నాయి?

సహాయ కమిషనర్: దూపదీప నైవేద్యం కింద ఉభయ జిల్లాలో 221 దేవాలయాలు ఉన్నాయి. రాష్ట్ర దేవాదాయశాఖ తదుపరి ఉత్తర్వులు వచ్చిన వరకు కొత్త దేవాలయాలకు దూపదీప నైవేద్యం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి : ఏ దేవాలయాలు దూపదీప నైవేద్యం కిందికి వస్తాయి?

సహాయ కమిషనర్: పురాతనమైనటువంటి దేవాలయాలకు దూపదీప నైవేద్యం వర్తిస్తుంది. దేవాలయాలకు ఆదాయం తక్కువగా దేవాలయం పేరిట ఎలాంటి భూమి లేకుండా ఉన్న వాటికి దూపదీప నైవేద్యం వర్తిస్తుంది. నగరం, మున్సిపాలిటి పరిధిలో దేవాలయాలకు దూపదీప నైవేద్యం వర్తించదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలకు మాత్రమే వర్తిస్తుంది.

ఆంధ్రజ్యోతి : చారిత్రాత్మక దేవాలయాల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

సహాయ కమిషనర్: నిజామాబాద్‌లో చారిత్రాత్మక దేవాలయాల్లో ఖిల్లా రఘునాథ రామాలయం, డిచ్‌పల్లి రఘునాథ ఆలయం తదితర దేవాలయాలు ఉన్నాయి. జిల్లాకేంద్రంలో చారిత్రాత్మక రఘునాథ ఆలయం భూములు దేవాదాయశాఖ పరిధిలోకి రాగానే పర్యాటక, ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం అభివృద్ధికి కొంత నిధులు మంజురయ్యాయి. వాటితో ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశాం. మరిన్ని నిధులకోసం ప్రతిపాదనలు పంపించాం.

ఆంధ్రజ్యోతి: పాలక మండలి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారా?

సహాయ కమిషనర్: దేవాదాయశాఖ పరిధిలోని దేవాలయాల పాలకమండలి పదవీ కాలం ముగిసిన వాటికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. గత నెలలో ప్రభుత్వం పలు పాలకమండలిల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జానకంపేట్, బోధన్ పాలక మండలిలు ప్రమాణస్వీకారం జరిగాయి.

ఆంధ్రజ్యోతి : దేవాదాయ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి?

సహాయ కమిషనర్: దేవాదాయశాఖ పరిధిలో సిబ్బంది కొరత ఉంది. ప్రభుత్వానికి ఖాళీల వివరాలను తెలియజేశాం. సిబ్బంది కొరత ఉన్నప్పటికి ఆలయాల అభివృద్ధికి, సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఆలయాల్లో అర్జీత సేవలు ఎలా జరుగుతున్నాయి ?

సహాయ కమిషనర్: భక్తులకు అనుగుణంగా దేవాలయాల్లో అర్జిత సేవలను అందిస్తున్నాం. భక్తులు వాటిని చెల్లించుకోవడానికి వీలుగా అర్జిత సేవలను ఏర్పాటు చేస్తాం. ఆలయాల్లో ప్రయోగాత్మకంగా మాస కళ్యాణాలను నిర్వహిస్తున్నాం. -నిజామాబాద్ కల్చరల్

నేడే సంకష్టహర చతుర్థి

● విఘ్నాలు తొలగుటకు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

● భక్తుల ఉపవాస దీక్షలు

నిజామాబాద్ కల్చరల్ : ఓం ఏకదంతాయ విద్మహేః వక్రతుండాయే ధీమహే, అంటూ ఓ గణాధిప మా కష్టాలను తొలగించి అండగా నిలిచి ప్రతి పనిలో విజయాన్ని అందించూ అని కోరుకుంటు విఘ్నేశ్వరుడు చవితి అయిన సంకష్ట పూజలను నిర్వహిస్తారు. జిల్లా వ్యాప్తంగా గణపతి దేవాలయాల్లో శుక్రవారం సంకటాలను హరించే సంకష్టహర చతుర్థి పూజలు జరగనున్నాయి. గణపతికి ఇష్టమైన కృష్ణపక్ష చవితిని సంకష్టహర చతుర్థి అని పిలుస్తారు. గణపతికి ప్రీతికరమైన సంకష్ట చవితిగా భక్తులు ఈ రోజున వినాయకుడిని కొలుస్తారు. చైత్రమాసం తొలి సంకట చవితి కావడంతో భక్తులు వినాయకుడికి విశేష పూజలు జరుపనున్నారు. సం కష్టహర చవితి రోజున రాత్రి 9.35 నిమిషాల కు ఉపవాసదీక్షను పాటించి చంద్రదర్శనంతో ఉపవాసదీక్షను విరమిస్తారు. గణపతి ఆలయాల్లో గణపతికి ఈ రోజున అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు జరుపుతారు. గణపతికి ప్రీతీకరమైన మందార పువ్వులు, గరికతో భక్తులు పూజలు నిర్వహిస్తారు. సంకష్టహర చవితివ్రత నియమాన్ని పాటించే భక్తులకు, గణపతి వారి కష్టాలను తొలగిస్తాడని నమ్మకం. గణపతి దేవాలయాల్లో ఈ రోజున అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, గణపతి హోమాలు, గరిక పూజ, మోదక పూజ జరుగుతాయి. గ్రహచార రీత్య గ్రహదోషాలు ఉన్నవారు వ్రత నియమాన్ని పాటించి, పూజలు చేసిన గ్రహ దోషాలు తొలిగిపోతాయని వేద పండితులు పేర్కొన్నారు. గణాలకు అధిపతి అయిన గణపతికి పూజలు నిర్వహిస్తే సకల శుభాలు కలుగుతాయని, సంకష్ట చతుర్థి వ్రతంతో కష్టాలు తొలిగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు.



గృహాల్లో ప్రత్యేక సంకష్టపూజలు

సంకష్టచవితి రోజు భక్తులు గృహాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ రోజున ఉదయాన్నే గణనాథుడికి పూజలు జరుపుతారు. రాత్రి వ రకు ఉపవాస దీక్షలను చేపట్టి గణనాథుడికి సాయంకాల అభిషేకాలు, అష్టోత్తర అర్చనల ను, గరిక పూజలను నిర్వహిస్తారు. కష్టాలతో సతమతమవుతున్న భక్తులు ఈ రోజు గణనాథుడికి పూజలు జరిపి చంద్రదర్శనం చేసుకుని ఉపవాస దీక్షను విరమిస్తారు. ఆలయాల్లోకి వెళ్లలేనివారు గృహాల్లో పూజలు నిర్వహించవచ్చునని పండితులు పేర్కోంటున్నారు.

సార్వజనిక్ గణపతి ఆలయంలో పూజలు

నగరంలోని సార్వజనిక్ గణపతి ఆలయంలో సంకష్ట హర చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వేలేటి పశుపతిశర్మ అన్నారు. ఆలయంలో ఉదయం 6గంటలకు అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, అర్చనలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలోని గో శాలలో సంకష్ట చతుర్థిని పురస్కరించుకోని గోమాతకు ప్రత్యేక పూజలు జరుగుతాయని అన్నారు. సాయంత్రం 6గంటలకు సామూహిక సంకష్టహర వ్రతాలు, పల్లకీ సేవ జరుగుతాయన్నారు. గాయత్రినగర్‌లోని వర సిద్ధి వినాయక ఆలయం, రఘునాథ చెరువు వద్ద గల మహా గణపతి ఆలయం, బ్రహ్మపురిలోని సిద్ధి వినాయక ఆలయం, న్యూ హౌజింగ్‌బోర్డులోని గణపతి ఆలయం, బోర్గాం లక్ష్మీగణపతి ఆలయాల్లో సంకష్టహర పూజలు జరుగునున్నాయి. చంద్రోదయం జరుగుతుందని, అనంతరం ఉపవాస దీక్షను భక్తులు విరమించాలని అన్నారు.

నివాస భవనాలలోనే గురుకులాలు!

● అరకొర వసతులతో అవస్థలు పడుతున్న విద్యార్థులు

● ఇరుకైన గదులు, రేకుల షెడ్లలో కొనసాగుతున్న ఎస్టీ గురుకుల పాఠశాలలు

ఎల్లారెడ్డి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన గురుకుల పాఠశాల ల పరిస్థితి పూర్తిగా గందరగోళంగా మారింది. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 52 ఎస్టీ గురుకుల పాఠశాలలను గత విద్యాసంవత్సరం నుంచి ప్రారంభి ంచింది. ఇందులో భాగంగానే జిల్లాలో 3 ఎస్టీ గురుకులాలను ప్రారంభించింది. గురుకులాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ప్రభు త్వం భావిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం పూర్తి భిన్నంగా కనిపిస్తున్నాయి. నివాస భవనాలలో హడావుడిగా వీటిని ఏర్పాటు చేయడంతో ఇరుకైన గదులు, రేకుల షెడ్లు, భవనాల ఆరు బయట ఎండలో చదువులు కొనసాగుతుండ డంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వీటి ఏర్పాటుపై సర్వత్రా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గురుకులాల ఏర్పా టులో కనీసం భవనాల ఎంపిక ఎలాంటి నిబంధ నలను పరి గణలోకి తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి దర్పణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటి వ రకు కొన్ని గురుకులాలో పూర్తి స్థా యిలో బోధన సిబ్బంది లేకపోవడంతో పాటు ఆధునిక విద్యను సమకూర్చే కంప్యూటర్లను సమకూర్చకపోవడంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. త్వరగా గురుకులను నివాస భవనాల నుంచి సొంత భవనాల పనులను త్వరితగతిన పూర్తి చేసి వాటిల్లోకి తరలించాలని విద్యార్థులు వేడుకుంటున్నారు.

ఉభయ జిల్లాలో 5 ఎస్టీ గురుకులాలు..

ప్రభుత్వం గత విద్యాసంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 52 ఎస్టీ గురుకులాలను ఏర్పాటు చేసింది. ఇం దులో భాగంగానే ఉభయ జిల్లాకు 5 గురుకులాలు మంజూరు చేసింది. నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయికి, మరొకటి సిరికొండ మం డలం చీ మన్‌పల్లికి మంజూరయ్యింది.

వసతుల లేమితో విద్యార్థుల అవస్థలు..

గత ఏడాది ప్రారంభించిన గురుకులాల్లో సరైన వసతులు అందుబాలులో లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇరుకైన గదులలో ఇబ్బందులు ఎదుర్కొంటునే తమ చ దువులు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నూతన భవనాల నిర్మాణ పనులు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుని తమ కష్టాలను తీర్చాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఆధ్యాత్మికం

రాహుకేతు దీపారాధనతో పనులు అనుకూలం



శ్రీభాష్యం కృష్ణమాచార్యులు

జాతకరీత్యా రాహుకేతుల వల్ల వివిధ పనుల్లో ఆటంకం ఏర్పడుతుంది. జాతక రీత్యా ఆయా వ్యక్తులకు గ్రహదోష నివారణ కోసం ప్రత్యేకంగా రాహుకేతు దీపారాధన చేయడం మం చిది. ఇందులో రాహుకాలంలో చేసే దీపారాధన నిమ్మ డొప్పలో నూనె పోసి దీపారాధన చేయాలి. ఈ దీపాన్ని రాహుకాలంలో చేయడం వల్ల పనుల్లో ఆటంకం వలన ఆగిపోతున్న పనులు అనుకూలిస్తాయి. రాహుదోషం నివారణకు సాయం సమయంలో కనకధార అమ్మ వారి ఆలయంలో తడిపిన పిండితో చేసిన ప్రమిదలతో దీపాలను వెలిగించడం వల్ల దోషాలు తొలిగిపోతాయి. దీంతో పాటు కనకధార స్తోత్రాన్ని పఠించడం మంచిది. -నిజామాబాద్ కల్చరల్

Leader Voice

విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వానికి చిన్నచూపు

● విపుల్‌గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు



ప్రభుత్వానికి విద్యార్థుల సమస్యల పట్ల చిన్న చూపు ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 4వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు బకా యిలుగా ఉన్నాయి. అయినా ఇతర ప్రాజెక్టుల పై ఉన్న ప్రేమ విద్యార్థులపై ప్రభుత్వానికి లేదు. ఒకేసారి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన గురుకుల పాఠశాలల్లో అనేక సమస్యలు ఉన్నాయి. అవి ఇప్పటికీ అద్దె భవ నాల్లోనే కొనసాగుతున్నాయి. కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల సమస్యలపై స్పందించాలి. -నిజామాబాద్ అర్బన్

స్తంభించిన ప్రజారవాణా వ్యవస్థ

● ఆర్టీసీ బస్సులన్నీ సీఎం సభకే ● ముందస్తు సమాచారం లేక ప్రయాణికుల ఇబ్బందులు ● భారీగా దండుకున్న ప్రైవేటు వాహనాలు


బస్సు లేక వెలవెల బోయిన ఆర్టీసీ బస్టాండ్


బస్సు కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు


ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు

సుభాష్‌నగర్: ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికులకు చుక్కలు చూపించాయి. సీఎం పర్యటన ముందస్తు సమాచారం ఇవ్వడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించడంతో ప్రయాణికులు గంటల తరబడి బస్టాండ్‌లలో బస్సుల కోసం వేచిచూడాల్సి వచ్చింది. ఒకరోజు ముందు నుండే అధికారులకు సమాచారం తెలిసిన ప్రయాణికులకు సమాచారం అందజేయడంలో విఫలమయ్యారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. సీఎం ఎస్సారెస్పీ పునర్జీవ పథకం బహిరంగ సభకు నిజామాబాద్ రీజియన్ పరిధిలోని సుమారు 460 బస్సులు తరలివెళ్లగా ప్రయాణికులకు బస్సులు లేక బస్టాండ్‌లలో బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. బస్సులన్నీ సీఎం సభకు తరలివెళ్లడంతో బస్టాండ్ ప్రాంగణం మొత్తం బస్సులు లేక నిర్మానుష్యంగా మారింది. గంటకోబస్సు మాత్రమే రావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చంటిపిల్లలతో బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. గ్రామాల నుంచి చదువుల కోసం కాలేజీకి, పాఠశాలలకు వచ్చిన విద్యార్థులు బస్సులు లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. ప్రయాణికుల రద్దీతో బస్టాండ్ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. కేవలం రాజధాని, లెగ్జరీ బస్సులు మాత్రమే నిజామాబాద్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరాయి. మిగతా బస్సులు లేక చాలా మంది ప్రయాణికులు ప్రైవేటు వాహనాల్లో వెళ్లవల్సి వచ్చింది. ఆర్టీసీ కంట్రోల్‌రూం అధికారులు ఉదయం నుంచి స్పీకర్ల ద్వారా సీఎం సభకు బస్సులు వెళ్లడం ద్వారా ఈ రోజు బస్సులను రద్దు చేశామని ప్రకటించారు. బస్టాండ్‌లో ప్రకటనలు ఇచ్చే బదులు ఒక రోజు ముందుగానే పత్రికలో ప్రకటనలు ఇస్తే బాగుండేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమైన పనులమీద ప్రయాణం చేస్తున్నామని బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎన్న డులేని విధంగా ఒ క సీఎం సభకు ప్రజారవాణాకు ముఖ్యమైన బస్సులను పంపడం ఎంతవరకు సమంజసమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్టీసీ బస్సులన్నీ సీఎం సభకు తరలివెళ్లడంతో ఇదే అదనుగా భావించిన ప్రైవేటు వాహనాలు విపరీతంగా రేట్లు పెంచేసి అంది నంత డబ్బులను దండుకున్నారు. బస్సు చార్జీకి అదనంగా ఐదు నుంచి పది రూపాయలు వసూలు చేశారు. జగిత్యాల, కోరుట్ల అయితే బస్సు చార్జీకి అదనంగా 20 నుంచి 30 రూపాయలు వసూలు చేశారు. ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో గత్యంతరం లేక ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. ఆర్మూర్ నుండి నిజామాబాద్ వరకు 20 రూపాయల బస్సు చార్జీ ఉండగా 30 రూపాయలు ఆటోవాలాలు తీసుకున్నారు.

ప్రైవేటు వాహనాల దోపిడీ



కూతురికి స్టాఫ్‌సెలక్షన్ కమీషన్ పరీక్ష ఉందని తాను వరంగల్ వెళ్లాలని బస్టాండ్‌కు వచ్చానని వరంగల్‌కు బస్సులు లేవని కంట్రోలర్‌ను అడిగితే బస్సులన్నీ సీఎంస భకు వెళ్లాయని చెబుతున్నారు. ముందుగా సమాచారం ఇస్తే బాగుండేది. ప్రైవేటు వాహనాల్లో వెళ్లేవాళ్లం. ఇప్పుడు ఎలా వెళ్లాలో తెలియక ఇబ్బంది పడుతున్నాం. ప్రైవేటు వాహనాలు కూడా దీన్ని అదనుగా చూసుకొని భారీగా రేట్లు పెంచేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించి సీఎం సభకు బస్సులను తరలించడం సరైందికాదు.

-సిద్దిరాములు, ప్రయాణికుడు

విద్యుత్ తీగలు పడి బాలికకు గాయాలు

మోపాల్: మండలంలోని కంజర్ గ్రామానికి చెందిన వర్షిక అనే బాలికపై బుధవారం రాత్రి విద్యుత్ తీగలు పడి తీవ్రగాయాలయ్యాయి. ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆరుబయట ఆడుకుంటుండగా వర్షికపై కరెంట్ స్థంబాల తీగలు ప్రమాదవశాత్తుగా పడిపోవడంతో అక్కడే ఉన్న స్థానికులు గమనించి కరెంట్ తీగలను తొలగించారు. అప్పటికే ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.



చికిత్స పొందుతున్న బాలిక (వర్షిక)

లబ్ధిదారులకు పంపిణీ చేసిన గొర్రెలు మృతి

రెంజల్: రెంజల్ మండల కేంద్రంలో గురువారం పంపిణీకి తీసుకు వచ్చిన సబ్సిడీ గొర్రెల్లో నాలుగు గొర్రెలు మృతి చెందాయి. గురువారం ఉదయం అనంతపురంనుంచి తీసుకు వచ్చిన గొర్రెలు సాయంత్రం నాలుగు మృతి చెందాయి. రవాణా వ్యవస్థలో లోపంతోనే మృతి చెందాయని కొందరు చెప్పగా అనారోగ్యంతో ఉన్నాయని మరికొందరు ఆరోపించారు. పంపిణీకి 24గంటలు గడవకముందే గొర్రెలు మృతి చెందడం శోచనీయం. అధికారుల నిఘాలోపం గొర్రెల మృతిలో స్పష్టంగా కనిపిస్తుంది. ఓ పక్కన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న శాఖ అధికారులు గొర్రెల మృతిని చూస్తే ఎంతమేరకు అవినీతి జరుగుతుందో అర్థమవుతుంది. ఇప్పటికైన అధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైన ఉంది. గొర్రెల మృతిపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. గొర్రెల కొనుగోలులో ఆరోగ్యంగా లేని గొర్రెలను అధికారులు పంపిణీ చేస్తున్నారడానికి ఇది నిదర్శనం.


రెంజల్ మండల కేంద్రంలో మృతిచెందిన గొర్రెలు

ప్రాజెక్టుల సమాచారం



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.10	90.31	9.361	0	300
నిజాంసాగర్	1,405.00	1,380.30	17.5	1.352	0	0

ఆర్టీఏ కార్యాలయం ముందు ఏబీవీపీ ధర్నా

నిజామాబాద్ రూరల్: నాగారంలోని రవాణా సంస్థ కార్యాలయం (ఆర్టీఏ) వద్ద ఏబీవీపీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. పోచంపాడులో సీఎం కేసీఆర్ బహిరంగ సభకు స్కూల్ పాఠశాల బస్సులు పంపాలని ఉత్తరం రాసిన డీటీవో వెంకటేశ్వర్‌రెడ్డి చర్యలను నిరసిస్తూ ఆర్టీఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాలకు సర్కార్ బస్సులను ఏ విధంగా ఉపయోగిస్తారని ప్రశ్నించారు. అధికారులు టీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం సరికాదన్నారు.

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,700
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,300
వెండి	10 గ్రాములకు	రూ. 410

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : లై - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : నక్షత్రం - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతమ్‌నంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : టాయిలెట్ (హిందీ)- 11.15, 2.15, 6.15, 9.15

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - జయ జానకి నాయక - 10.40, 04.30, 07.20.
నేనే రాజు నేనే మంత్రి -1.30, 10.30.
స్క్రీన్ 2 - నేనే రాజు నేనే మంత్రి - 10.40, 07.25
జయ జానకి నాయక - 01.35.
ఫిదా - 04.30, 10.25.
స్క్రీన్ 3 - లై - 10.45, 1.25, 04.20, 07.20, 10.20.

- నిజామాబాద్ అర్బన్

హలో..హలో..

ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

సమస్యల వలయంలో దాస్‌నగర్

జర దేఖో!!



చెత్తచెదారంతో ప్రమాదకరంగా బావి



ముళ్ల పొదలో నిరుపయోగంగా నీటి ట్యాంకు

- రహదారి పక్కనే ఉన్నా అభివృద్ధి శూన్యం
- కరువైన మౌలిక వసతులు
- దశాబ్దాలు గడిచినా దశ తిరగని గ్రామం
- పట్టించుకోని అధికారులు

మాక్లూర్: ప్రభుత్వం మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్న అది కార్యరూపం దాల్చదన్నా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న దాస్‌నగర్ మాత్రం అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. గ్రామంలో మౌలిక వసతులు కరువవ్వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం ఇట్టి రహదారి గుండానే జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రయాణిస్తున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెలితే..... మండలంలోని బోర్గాం (కే) గ్రామ సచివాలయ కాలనీలోని దాస్‌నగర్ గ్రామం సుమారు 30 ఏళ్ల క్రితం ఏర్పాటైంది. గ్రామంలో 90 శాతం మంది ఒడ్డెర కులస్తులు ఉన్నారు. గతంలో నిజాంసాగర్ కెనాల్ పనులు నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి రాళ్లకొట్టుకుంటూ ఇక్కడ జీవనం సాగిస్తున్నారు. మారుతున్న కాలనుగుణంగా కంకర మిషన్లు వెలియడంతో వారికి జీవనోపాధి కూడా కరువయ్యింది. దీంతో వీరు కూలీ పనులు చేసుకుంటూ చాలీచాలని వేతనంతో జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో కనీస సౌకర్యాలైన మురికి కాలువలు, అంతర్గత రోడ్డు, వీధి దీపాలు, పారిశుధ్యం ఎక్కడ కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. ముళ్లపొదల్లో నిరుపయోగంగా మంచినీటి ట్యాంకు చెత్తచెదారంతో ప్రమాదకరంగా బావీ రోడ్లకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, మురికి కాలువలు లేక రోడ్లపైనే పారుతున్న మురికి నీటితో తీవ్ర అవస్థలకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగా కుండా గత కొన్నేళ్లనుంచి తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నా ఇళ్లకు కూడా ఇళ్లపట్టాలు మంజూరు చేయడం లేదని అన్నారు. దీంతో తమజీవన విధానం దుర్భరంగా మారిందని గ్రామంలో నివసించడానికి కనీస సౌకర్యాలు, ఉపాధి కరువై అవస్థలకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కుల వృత్తులు చేతివృత్తుల వారికి ప్రోత్సహిస్తున్నట్లే తమకు నిధులు కేటాయించి ఆర్థిక సహాయంతో పాటు ఉపాధి కల్పించాలని కోరుతున్నారు. అంతేకాకుండా గ్రామంలో మౌలిక సదుపాయలు కల్పించాలన్నారు. ఇకనైనా అధికారుల తో పాటు ప్రజా ప్రతినిధులు పట్టించుకుని తమ సమస్యలు తీర్చాలన్నారు.

గ్రామంలో పారిశుధ్యం కరువు..



గ్రామంలో చెత్తచెదారంతో నిండి పారిశుధ్యం కరువయ్యింది. రోడ్లకు ఇరువైపులా పిచ్చిమొక్కలు మురికి నీరుపై దుర్గంధంగా ఉన్న మురికి నీటిపై దోమలు చేరి అనారోగ్యాల బారిన పడుతున్నాం. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న ఫలితం లేదు. ఇకనైనా గ్రామంలో వెంటనే పారిశుధ్య పనులను చేపట్టాలి.

- ఎల్లయ్య, గ్రామవాసి, దాస్‌నగర్

వడ్డెరలకు ఉపాధి కల్పించాలి..



తాము రాళ్లకొట్టి జీవనం సాగించే వారమని ప్రస్తుతం పని లేక ఇబ్బందులకు గురవుతున్నాం. ప్రభుత్వం కులవృత్తులు చేతివృత్తులకు ప్రోత్సహిస్తున్నట్లే తమకు కూడా అధిక శాతం నిధులు కేటాయించి ఉపాధి కల్పించాలి. ఇకనైనా అధికారులు వెంటనే ప్రభుత్వానికి తమ జీవన నివేదికను పంపించాలి.

- శ్రీనివాస్, గ్రామవాసి, దాస్‌నగర్

ఇంటర్వ్యూ

గొర్రెల పంపిణీ పథకంలో అక్రమాలకు చోటులేదు



సంతోష్, పశువైద్యాధికారి, మాక్లూర్

ఆంధ్రజ్యోతి:మండలంలో ఎంతమందికి గొర్రెలు పంపిణీ చేశారు.

పశువైద్యుడు: మండలంలో 200 మందికి గొర్రెలు పంపిణీ చేశాం.

ఆంధ్రజ్యోతి:ఎన్ని గ్రామాల్లో పంపిణీ కార్యక్రమం జరిగింది ?

వైద్యుడు:మండలంలోని 15 గ్రామాల్లో పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఆంధ్రజ్యోతి: గ్రామాల్లో ఏవిధంగా పంపిణీ చేశారు. ?

వైద్యుడు: ప్రతి గ్రామంలో 16 మంది చొప్పున పంపిణీ చేశాము.

ఆంధ్రజ్యోతి:గొర్రెలపంపిణీ పథకంలో అక్రమాలు జరుగుతున్నయన్నా ఆరోపణలు వినవస్తున్నాయి. ?

వైద్యుడు:గొర్రెల పంపిణీ పథకంలో ఎలాంటి అక్రమాలు జరగడం లేదు. రైతులను అనంతపూర్‌కు తీసుకెళ్లి గొర్రెలను ఇస్తున్నాం. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పకడ్బందీ చర్యలు చేపట్టాం. అక్రమాలకు తావులేదు.

ఆంధ్రజ్యోతి: ఈ పథకం పట్ల రైతులు ఏమంటున్నారు?

వైద్యుడు:గొర్రెల కాపరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నిజమైన లబ్ధిదారులకు గొర్రెలు పెంచుకునే అవకాశం లభించిందంటున్నారు.

ఆంధ్రజ్యోతి: మండలంలో థర్డ్‌పార్టీ ఎన్‌క్వైరీ గురించి చెప్పండి ?

వైద్యుడు: లబ్ధిదారుల వద్ద గొర్రెలు ఉన్నాయా,లేదా కొన్నార లేక ఎన్ని చనిపోయాయని కలెక్టర్ ఆదేశానుసాగరంగా విచారణ కొనసాగుతుంది.

- మాక్లూర్

లెన్స్ స్టోరీ

నిరుపయోగంగా ఉన్న చేతిపంపు



మండలంలోని ముల్లంగి గ్రామంలో చేతిపంపు నిరుపయోగంగా మారింది. గతంలో భూగర్భ జలాలు తగ్గడంతో చేతిపంపులను పట్టించుకోలేదు. ప్రస్తుతం నీటిమట్టం పెరిగింది. చేతి పంపు వినియోగంలోకి తెస్తే తాగునీటి అవసరాలు తీరడమే కాక పశువులకు తాగునీరుల లభిస్తుంది.నిరుపయో గంగా ఉన్న చేతిపంపులకు మరమ్మతు లు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

- మాక్లూర్

సీఎం సభకు భారీ బందో బస్తు

ఆర్మూర్ రూరల్, భీమ్‌గల్, నంది పేట్: పోచంపాడ్‌లో గురువారం నిర్వహించిన ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు బహిరంగా సభకు భారీ బందోబస్తు నిర్వహించారు. ఆర్మూర్ నుంచి పెర్కిట్ బైపాస్‌రోడ్, బాల్కొండ, ముప్కాల్ బైపాస్ రోడ్ పోచంపాడ్ చౌరస్తా వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పోచంపాడ్ చౌరస్తానుంచి వెహికల్ పాస్ వున్న వాహనాలను మాత్రమే లోపలికి అనుమతించారు. సబాస్థలి వద్ద మూడు చోట్ల పోలీసులు మెటల్ డికెక్టర్లలో ప్రతి ఒక్కరిని క్షుణంగా తనిఖీ చేసిన తరువాతనే లోపలికి పంపించారు. మహిళలకు, పురుషులకు కళాకారులకు వీఐపీ, మీడియా వారికి వేర్వేరుగా ఏర్పాట్లు చేశారు. సభాస్థలం వద్దకు ఎమ్మెల్యేలతో పాటు వచ్చిన ఇతర నాయకులు పోలీసులు అడ్డుకుని వీఐపీ గ్యాలరీలో కూర్చోవలసిందిగా సూచించారు. హైదరాబాద్ రేంజి ఐజీ స్టీఫెన్ రవీంద్ర, నవీన్‌చంద్ర, నిజామాబాద్ డీఐజీ శివకుమార్‌రెడ్డి, సీపీ కార్తికేయ, కామారెడ్డి ఎస్పీ శ్వేతారెడ్డి బందోబస్తును పర్యావేక్షించారు. సీఎం సభాస్థలికి సమీపంలో ప్రెస్ గ్యాలరీ వెనుక చెట్టవద్ద గుమిగూడి ప్రజలకు పోలీసులు అక్కడి నుంచి సభ లోపలికి పంపించారు.



సభాస్థలి వద్ద మెటల్ డిటెక్టర్‌తో తనిఖీ చేస్తున్న పోలీసులు

ఉన్నత విద్యకోసం విద్యార్థినికి ఆర్థిక సహాయం

ఆర్మూర్ అర్బన్ : నందిపేట్ మండలం దత్తాపూర్ గ్రామానికి చెందిన పొన్న ప్రియాంకకు ఉన్నత విద్య చదువుకునేందుకు ఆర్మూర్ గురువారం పద్మశాలి సంఘం సభ్యులు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పోస్టు గ్రాడ్యుయేషన్ చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న పద్మశాలి వసతి గృహంలో సీటు ఇప్పించారు. జిల్లా పద్మశాల సంఘం అధ్యక్షుడు త్రివేణి గంగాధర్ 5500 లు , కొక్కుల రమాకాంత్, బొడ్డు గంగాధర్, చౌటి మోతిరామ్ వేయి రూపాయల చొప్పున చింత నరహరి, ఇట్టెం సాయన్న , బిజ్జు సంతోష్‌లు 5 వందల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గనపురం సంతోష్, మండల అధ్యక్షుడు మానేటి లింబాద్రి, నారాయణ పాల్గొన్నారు.



విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేస్తున్న జిల్లా పద్మశాలీ సంఘ అధ్యక్షుడు త్రివేణి గంగాధర్

వెల్మల్‌లో సాయిబాబా విగ్రహం ఊరేగింపు



వెల్మల్‌లో సాయిబాబా విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

నందిపేట: మండలంలోని వెల్మల్ గ్రామంలో గురువారం సాయిబాబా విగ్రహాన్ని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. శుక్రవారం శ్రీకేదారేశ్వర ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీమంగి రాములు శత్రుల మీదుగా ప్రతిష్టాపన చేస్తారని తెలిపారు. విగ్రహదాతగా వన్నెల్ దాస్ పార్థసారధి వ్యవహరించారు.అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వన్నెల్‌దాస్, శేఖర్, వీడీసీ చైర్మన్ అల్లకొండ లింగం, గ్రామస్థులు మహిళలు, ఉన్నారు.

చలో పోచంపాడ్‌కు తరలిన టీఆర్ఎస్ శ్రేణులు

మాక్లూర్: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం శంకుస్థాపన సభకు మండలం నుంచి గురువారం వేలాది మంది ప్రజలు బస్సులో తరలివెళ్లారు. పునరుజ్జీవ పథకానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేసిన అనంతరం బహిరంగ సభకు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు బస్సులు, కార్లలో తరలివెళ్లారు. సుమారు 3వేలకు పైగా తరలివెళ్లినట్లు తెలిసింది.

నందిపేట : బాల్కొండ మండలంలోని పోచంపాడ్‌లో జరిగిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం బహిరంగ సభకు నందిపేట మండలం నుంచి టీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ప్రభుత్వం పంపిన ఆర్టీసీ బస్‌లలో కాకుండా కార్లు, ద్విచక్ర వాహనాలలో నాయకులు, కార్యకర్తలు వెళ్ళారు. పలు పార్టీల నాయ కులు వంట చేసుకొని తీసుకువెళ్లారు.



సీఎం సభకు వచ్చిన టీఆర్ఎస్ నాయకులు

12 నెలల్లో పునరుజ్జీవ పనులు పూర్తి

◆ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు

ఆర్మూర్/నంది పేట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం పనులను 12 నెలల్లో పూర్తి చేస్తామని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ సాక్షిగా మూడు షిఫ్టులు పని చేసి పనులు వెంటనే పూర్తి చేసి ఎస్సారెస్పీని నింపుతామని మంత్రి తెలిపారు. తెలంగాణ వచ్చే ఏం వస్తది అని ప్రశ్నించిన వారికి కనువిప్పు కలిగించడానికే పునరుజ్జీవన పథకం చేపడుతున్నామన్నారు. ఉత్తర తెలంగాణ రైతుల ఊపిరి ని నిలబెట్టడానికి ఈ పథకం ఉపయోగ పడు తుందని మంత్రి తెలిపారు. సీఎం కేసీఆర్ ఒక రైతుగా, ఇంజనీరుగా ఆలోచించి అతి తక్కువ ఖర్చు, ముంపు, సమయం, నిధులతో ఎక్కువ ఆయకట్టుకు సాగు అందించడానికి ప్రాజెక్టులను చేప డుతున్నట్లు హరీష్ రావు వివరించారు. దీనికి కర్త, కర్మ, క్రియ కేసీఆరే అని అన్నారు. దవలేశ్వరం ఆనకట్టును బ్యారేజీగా మార్చి ఆంధ్రా ప్రాంతం వారు నీటిని



మాట్లాడుతున్న మంత్రి హరీష్ రావు

వాడుకున్నట్లే సుంకేసుల, సదర్ మాట్‌లను వరద కాలువను బ్యారేజ్‌లుగా మార్చి తాగు నీరు అందిస్తామని మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఆంధ్రానేతల పాలనలో ఎడుమ కాలువ, ఆర్డీఎస్ ద్వారా నీళ్లు రాలేవని, ఈ పథకం పూర్తి అయితే రైతులకు రెండు పంటలకు నీరు ఇస్తామని అన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఎస్సారెస్పీని నింపి లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందిస్తామని ఆలోచించలేదని, కేసీఆర్ మాత్రమే ఎటువంటి రీ డిజైన్ లేకుండా నీళ్లు ఇవ్వడానికి సిద్ధపడినట్లు గుర్తు చేశారు. అపర భగీరథుడు కేసీ ఆర్‌పై నమ్మకంతో 40 డిగ్రీల ఎండలో సభకు వచ్చారంటే ప్రభుత్వంపై ఎంత ధీమాగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఆయనపై భరోసాతోనే రైతులు స్వచ్ఛందంగా ఈ సభకు ఇంకా తరలివస్తున్నారని హరీష్‌రావు తెలిపారు.

అన్ని రంగాల ప్రజల అభివృద్ధి..

◆ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల



మాట్లాడుతున్న మంత్రి అల్లోల

రాష్ట్ర ప్రభుత్వం అన్ని రం గాల అభివృద్ధికి కృషి చేస్తోం దని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. 200 కిలో మీటర్ల దూరం నుంచి నీటిని లిఫ్ట్ చేసి ఎస్సారెస్పీని నింపుతామని తెలిపారు. 8, 9 టీఎంసీలు ఉన్న నీటి సామర్థ్యం 80 నుంచి 90 టీఎంసీలకు చేరుతుందని ఇలా జరిగితే ముఖ్యంగా ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల్, కొమురంభీం జిల్లాలు సస్యశ్యామలం అవుతాయని మంత్రి వివరించారు. పాత లిఫ్ట్‌లకు మరమ్మతులు చేపట్టి వాటి పరిధి కింద ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని అన్నారు. త్వరలోనే గడ్డెన్న, స్వర్ణ, సాగర్ మాట్‌కు కాళేశ్వరం నీటితో కళకళ లాడుతాయని మంత్రి చెప్పారు.

కోటి ఎకరాలకు నీరందించడమే లక్ష్యం..

◆ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం

రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టుల రూప కల్పన చేశారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, రాష్ట్ర మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, ఈటల రాజేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావ్, మహేందర్ రెడ్డి, జోగు రామన్న, జగదీశ్వర్ రెడ్డి, ఎంపీలు కల్వకుంట్ల కవిత, బాల్క సుమన్, బీబీ పాటిల్, ప్రభాకర్ రెడ్డి, గడ్డం నగేష్, వినద్ కుమార్, రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్, ప్రభుత్వవిప్ గంప గోవర్దన్, ఢిల్లీ ప్రభుత్వ విప్ వేణుగోపాల చారి, ఎమ్మెల్యేలు ఆశన్నగారి జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి పోచారం

గోవర్దన్, గణేష్ గుప్తా, షకీల్, హన్మంత్ షిందే, ఏనుగు రవీందర్ రెడ్డి, తీగల కృష్ణారెడ్డి, రసమయి బాలకిషన్, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, రమేష్, దివాకర్‌రావ్, కోనేరు కోనప్ప, విద్యాసాగర్ రావ్, మర్రి జనార్ధన్ రెడ్డి, బొడిగె శోభ, పుట్ట మధు, రేఖానాయక్, చింత ప్రభాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావ్, కొండ సురేఖ, ఎమ్మెల్సీలు వీజి గౌడ్, డాక్టర్ భూపతి రెడ్డి, రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, నారదాసు లక్ష్మణ్‌రావు, భానుప్రకాష్ రావ్, ఫరీదుద్దీన్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పురానం సతీష్, టీఎస్ డైరీ చైర్మన్ లోక బాపురెడ్డి, టీఎస్ఎండీసీ చైర్మన్ సుభాష్‌రెడ్డి, జడ్పీ చైర్మన్లు ధఫేదర్ రాజు, తుల ఉమ, శోభారాణి, మహిళా విభాగం అధ్యక్షురాలు సుధారాణి, మాజీ మంత్రులు వినోద్, లక్ష్మీకాంత్‌రావ్, మాజీ ఎంపీపీలు రమేష్ రాథోడ్, వివేక్, నగర మేయర్ ఆకుల సుజాత, డీసీఎమ్మెస్ కుతుబుద్దీన్, జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, నాయకులు రామ్‌కిషన్ రావు, బి.విఠల్‌రావు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంటీసీలు తదితరులు ఉన్నారు.

సీఎం సభకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం

◆ ఒకరి మృతి.. పలువురికి తీవ్ర గాయాలు ◆ క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి పోచారం



క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి పోచారం (ఇన్‌సెట్లో) మృతుడు చందర్

నిజామాబాద్(ఖిల్లా): నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ ప్రాజెక్ట్ వద్ద నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు వెళ్తుండగా ఆర్మూర్ మండలం అంకాపూర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వర్ని మండలం శంకోర గ్రామానికి చెందిన రైతు చందర్ మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. అంకాపూర్ వద్ద లారీ (టైర్) చక్రం ఊడిపోయింది. ఊడిపోయిన చక్రం దూసుకొచ్చి చందర్‌పై పడింది. ఈ ఘటనలో చందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. చందర్‌తో పాటు ఉన్న మరో ముగ్గురు రైతులకు తీవ్రగాయాలయయ్యాయి. వీరిని చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వీరు చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచా రం శ్రీనివాస్‌రెడ్డి క్షతగాత్రులను పరామర్శించారు. మృతి చెందిన చందర్ కటుంబానికి టీఆర్ ఎస్ పార్టీ ద్వారా రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని మంత్రి తెలిపారు.

సీఎం సభ సైడ్‌లైట్స్

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరద కాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద నిర్మించే పునరుజ్జీవ ఫైలాన్ ఎదుట సీఎం కేసీఆర్ భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, ఎంపీ కవిత, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి చిత్రపటాలు చూపరులను ఆకర్షించేలా ఏర్పాటు చేశారు.

◆ ముఖ్యమంత్రి రాక ముందు మంత్రి హరీష్ రావు, ఈటెల రాజేంధర్ ఫైలాన్‌ను పరిశీలించారు. కేసీఆర్ వచ్చే ముందు ఏర్పాట్లను పరిశీలించారు.

◆ రాజ్యసభ సభ్యుడు డి. శ్రీనివాస్ ఫైలాన్ వద్దకు వచ్చేందుకు ప్రయత్నించగా పోలీస్ సిబ్బంది అక్కడే నిలిపివేశారు. ఆయనకు ప్రత్యేకండా కుర్చీ వేసి కూర్చోబెట్టారు.

◆ సీఎం కేసీఆర్ ఫైలాన్ ఆవిష్కరణ చేసేందుకు 11:31 నిమిషాలకు ప్రాజెక్టుపైకి చేరుకున్నారు. మంత్రులు ఆయనకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

◆ 11:36 నిమిషాలకు పునరుజ్జీవన పథకం పనులను మట్టి తవ్వి ప్రారంభించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి 11:45 నిమిషాలకు ఫైలాన్‌కు ఆవిష్కరించారు. 11:56 నిమిషాలకు పోచంపాడ్ సభాస్థలికి బయలుదేరి వెళ్లారు.

పునరుజ్జీవ పథకం పంప్ హౌస్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి హరీష్ రావు

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం కోసం నిర్మించే పంపౌజ్ స్థలాన్ని గురువారం భారీ నీటి పారుదలశాఖ మంత్రి హరీష్ రావు పరశీలించారు. నిర్మాణం చేపట్టే విధానం, ఎంత ఎత్తులో చేపట్టే వీలుంటుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసే ఫైలాన్‌ను పరిశీలించిన అనంతరం వరద కాలువ హెడ్ రెగ్యులేటర్‌పైకి ఎక్కి వరద కాలువను పరిశీలించారు. రివర్స్ పంపింగ్ చేపడితే కాలువ నీటితో నిండి సాగుకు ఇబ్బందులు ఉండవని ఆశాభావం వ్యక్తం చేశారు. పంపింగ్ చేసే విధానాన్ని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫైలాన్ వద్ద ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని పరిశీలించారు. పునరుజ్జీవ పథకం మ్యాప్‌ను పరిశీలించగా అధికారులు ఆయనకు పథకం నిర్మాణం, పంపులు ఏర్పాటు చేసే విధానాన్ని వివరించారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, షకీల్, ఏనుగు రవీందర్, రేఖానాయక్ తదితరు లు ఉన్నారు.



వరద కాలువను పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు

రోడ్లు మంజూరు చేయాలని కటౌట్ ఎక్కిన ఆదిలాబాద్ జిల్లా సర్పంచ్, మరో యువతి

బాల్కొండ: నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ సభలో ఏర్పాటు చేసిన భారీ కటౌట్ ఎక్కి ఆదిలాబాద్ జిల్లా కడెం మండలం గంగాపూర్ సర్పంచ్ చంద్రవాస్ హల్‌చల్ చేశారు. మూడేళ్లయినా తమ గ్రామంలో రోడ్లు మంజూరుకు నోచుకోలేదని డిమాండ్ చేస్తూ సీఎం సభలో ప్రసంగిస్తుండడానే ఆయన కటౌట్ ఎక్కారు. సీఎం ప్రసంగం ముగించుకుని హెలీప్యాడ్ వద్దకు చేరుకునేలోపు గమనించిన రోప్ పార్టీ, పోలీసులు కిందకు దింపేందుకు నచ్చజెప్పారు. తనకు హామీ ఇచ్చేంత వరకు దిగబోనని భీష్మించు కూర్చున్నారు. చివరికి పోలీసులు పైకిఎక్కి అతన్ని కిందికి దింపారు.

ఇంటి కోసం యువతి..

నిరుపేద కుటుంబమ్మైన తమకు ప్రభుత్వం సొంత ఇంటిని నిర్మించాలని సభా ప్రాంగణంలో ఉన్న కటౌట్ ఎక్కి పోచంపాడ్‌కు చెందిన యువతి విజయలక్ష్మీ కొద్దిసేపు నిరసన తెలిపింది. ఎన్నో ఏళ్లుగా తమకు ఇల్లు లేక అద్దె గృహంతో జీవితం వెల్లదీస్తున్నానని కంటతడి పెట్టుకుంది. అయితే పోలీస్ సిబ్బంది ఆమెకు న్యాయం చేస్తామని న చ్చచెప్పి కిందికి దింపారు. ప్రభుత్వ తమ కుటుం బాన్ని ఆదుకోవాలని కన్నీరుమున్నీరుగా విలపిం చింది. అనంతరం మహిళా కానిస్టేబుళ్లు ఆ యువతిని తీసుకెళ్లారు.



సభా ప్రాంగణంలో కేసీఆర్ కటౌట్ ఎక్కిన ఆదిలాబాద్ జిల్లా గంగాపూర్ సర్పంచ్ చంద్రవాస్



కిందకు దించుతున్న కానిస్టేబుల్



మాట్లాడుతున్న విజయలక్ష్మీ



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చోపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

పదాలు గుర్తించండి



L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

చుక్కలు కలపండి



జంతర్‌మంతర్

1. శఆయం ▶ ....
2. రుబవు ▶ ....
3. రువృత ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. HROE ▶ ....
3. SWET ▶ ....

రంగులు వేయండి




మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

ఎస్సారెస్పీనే

తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చింది

❖ కాళేశ్వరం నీళ్ల ద్వారా నిజామాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేస్తా: పోచంపాడ్ పునరుజ్జీవ సభలో సీఎం కేసీఆర్

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

ఎస్సారెస్పీనే తెలంగాణ ఉద్యమానికి ఊతం ఇచ్చింది. ప్రాజెక్టు దుస్థితి చూసే ఉద్యమం చేపట్టాను. నిజామాబాద్ జిల్లాలోని మోతె గ్రామమే నా ఉద్యమానికి మద్దతు ఇచ్చింది. తెలంగాణ సాధించే సహకారాన్ని అందించింది. నెహ్రూ హయాంలో మొదలై ఇందిరాగాంధీ హయాంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు 54 ఏళ్లు అయినా స్టేజ్1కు పూర్తిస్థాయిలో నీళ్లు అందించడం లేదు. ఉద్యమానికి ఊతం ఇచ్చిన ఎస్సారెస్పీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకాన్ని చేపట్టానని సీఎం కేసీఆర్ అన్నారు. కాళేశ్వరం నీళ్లతో నిజామాబాద్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాలైన నిర్మల్, కామారెడ్డి, మంచిర్యాల్, జగిత్యాలతో పాటు ఇతర జిల్లాలను సశ్యశామలం చే స్తామన్నారు. ఉద్యమానికి ఊతమిచ్చిన నిజామాబాద్ జిల్లాను మర్చిపోలేనన్నారు. ఆనాడు ఎస్సారెస్పీపై చర్చించిన విధంగానే భగవంతుడు తనకు సహకరించాడని సీఎం అన్నారు. ఉద్యమం చేపట్టడంతో రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసుకున్నానన్నారు. భగవంతుని కృప వల్లనే ఈ పథకానికి శంకుస్థాపన చేశానన్నారు. వచ్చే జూలై నాటికి పథకం పనులు పూర్తిచేయడంతో పాటు కాళేశ్వరం ద్వారా నీళ్లు అందిస్తానన్నారు. రాష్ట్రం సశ్యశామలం అయ్యే విధంగా ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తామన్నారు. తెలంగాణను పట్టించుకోని నేతలే ఈ రోజూ ప్రాజెక్టులపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. రైతాంగం ప్రభుత్వం చేస్తున్న పనులకు మద్దతు ఇవ్వాలన్నారు. ప్రాజెక్టులను అడ్డుకుంటున్న కాంగ్రెస్ నేతలను నిలదీయాలని సీఎం రైతులకు పిలుపునిచ్చారు. మీరు మౌనంగా ఉండకుండా ప్రాజెక్టులు అయ్యేవిధంగా సహకరించాలని కోరారు. రైతాంగం కోసమే ఈ ప్రాజెక్టులన్నీ చేపట్టామని తెలిపారు. రైతులకు 24గంటల విద్యుత్‌ను అందించడంతో పాటు అన్ని రకాల కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న నూతన రాష్ట్రానికి చేయూత నివ్వాలన్నారు. ఆంధ్ర పాలనలో ప్రాజెక్టులను పట్టించుకోకపోవడం వల్లనే తెలంగాణకు ఈ పరిస్థితి ఎదురైందని సీఎం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నిజామాబాద్ జిల్లా మద్దతును పదేపదే సీఎం గుర్తు చేసుకున్నారు. ఉద్యమంలో సహకరించిన విధంగానే రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని నిజామాబాద్ జిల్లా ప్రజలను సీఎం కోరారు.

సభ సక్సెస్..

ఎస్సారెస్పీ వద్ద నిర్వహించిన సభ విజయవంతంతో టీఆర్ఎస్ నేతలు జోష్‌లో ఉన్నారు. వర్షంతో పాటు ప్రజలు వస్తారో లేదో నని ఆందోళనలో ఉన్నవారికి ఎండను సైతం లెక్కచేయకుండా భారీగా తరలిరావడంతో పార్టీ నేతల్లో ఉల్లాసం కనిపించింది. సభ విజయవంతం కోసం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఎమ్మెల్యేలు కృషి చేశారు. వారి నియోజకవర్గ పరిధి నుంచి భారీగా ఆర్టీసీ, ఇతర వాహనాల ద్వారా రైతులు, మహిళలు వచ్చే విధంగా ఏర్పాట్లు చేశారు. మండలాల వారీగా సమావేశానికి ఎక్కువ మంది రావడంతో నేతలు ఊపిరి పీల్చుకున్నారు. సీఎం సైతం రైతులను చూస్తూ జోష్‌గా మాట్లాడడంతో జిల్లా నేతలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం సభ వల్ల జిల్లాలోని నేతలతో పాటు కార్యకర్తలు మరింత సమన్వయంతో పనిచేసే అవకాశం ఏర్పడిందని వారు తెలిపారు. ఈ రెండు జిల్లాలతో పాటు నిర్మల్, ఆదిలాబాద్, కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల్, ఆసీఫాబాద్, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, మహబూబాబాద్, సిరిసిల్లా జిల్లాల నుంచి భారీగా జనం ఈ సభకు వచ్చారు.

ఎస్సారెస్పీకి జనకళ..

సీఎం సభకు తరలివచ్చిన వేలాది మంది ఎస్సారెస్పీ పైకి వెళ్లారు. ప్రాజెక్టును చూశారు. ఒకేసారి వేలాది మంది ప్రాజెక్టుపైకి వెళ్లడంతో జనకల కనిపించింది. సభ ముగిసిన సాయంత్రం 6గంటల వరకు ఎక్కువ మంది ప్రాజెక్టు పైనే ఉన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ప్రాజెక్టును చూసి వెళ్లారు.

ఊపిరిపీల్చుకున్న అధికారులు..

సీఎం నిజామాబాద్ జిల్లా పర్యటన సజావుగా జరగడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. సభ కోసం సీఎం వారం రోజులే సమయం ఇవ్వడంతో యంత్రాంగం ఉరుకుల పరుగులతో ఏర్పాట్లను చేసింది. పైలాన్ నిర్మాణంతో పాటు సభ వద్ద ఏర్పాట్లను చేశారు. నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండలాల అధికారులతో పాటు జిల్లా అధికారులను అక్కడ మొహరించి పనులయ్యే విధంగా చూశారు. నిజామాబాద్ కలెక్టర్ డాక్టర్ యోగితారాణా, జేసీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ ఏర్పాటు పనులను చేశారు.

భారీ భద్రత..

సీఎం పర్యటన సందర్భంగా రెండు రోజుల పాటు పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద వందలాది మంది పోలీసులను వినియోగించారు. పోచంపాడ్ గెస్ట్‌హౌస్ చుట్టూ మూడంచల భద్రతను ఏర్పాటు చేశారు. సీఎం వద్దకు ప్రధానమైన ప్రజాప్రతినిధులే తప్ప ఎవరినీ అనుమతించలేదు. చివరకు మీడియాను కూడా గెస్ట్‌హౌస్ పరిసర ప్రాంతాల్లోకి వెళ్లనివ్వలేదు. సీఎం నిజామాబాద్ జిల్లా రాక సందర్భంగా కూడా గెస్ట్‌హౌస్‌లో ఫోటోలు తీసే అవకాశం కూడా కల్పించలేదు. హైదరాబాద్ రేంజ్ ఐజీ స్టీఫెన్ రవీంద్ర, నిజామాబాద్ రేంజ్ డీఐజీ శివశంకర్‌రెడ్డి, సీపీ కార్తికేయ ఆధ్వర్యంలో ఈ బందోబస్తును ఏర్పాటు చేశారు. సీఎం సభ బందోబస్తు బాగానే చేసిన ఒకేసారి జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో జిల్లా పోలీసు యంత్రాంగం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. సీఎం సభకు బందోబస్తుకు వచ్చిన పోలీసులు వెళ్లిపోగా జిల్లా పోలీసులు మాత్రమే రాత్రి 10గంటల వరకు ఉండి ట్రాఫిక్‌ను నియంత్రించారు. వాహనాలకు ఇబ్బందులు లేకుండా చూశారు. సీఎం సభ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు భారీ నిఘాను ఏర్పాటు చేశారు. చివరకు సభలో కూడా విద్యార్థులు, వివిధ సమస్యలపై విన్నవించుకునేందుకు వచ్చిన వారిని కూడా వదలిపెట్టలేదు. అందరినీ తనిఖీ చేసి పంపించారు. కొంతమంది దగ్గర కరపత్రాలు, పోస్టర్లు ఉన్నా వాటిని తీసుకొని వారిని సభకు రాకుండా బయటకి పంపించారు.

సీఎం సభపై టీఆర్ఎస్ నేతల చర్చ..

సీఎం సభకు మంత్రులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జెడ్పీచైర్మన్లు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లతో పాటు భారీగా ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు తరలివచ్చారు. సీఎం సభ సందర్భంగా వేలాది మంది వచ్చినా సమయానికి అందరూ చేరుకోకపోవడంపై పార్టీ నేతలు చర్చించుకున్నారు. ముందస్తుగానే సభకు అందరూ చేరుకునే విధంగా చూస్తే లక్షలాది మంది సభకు హాజరై ఉండేవారని కొంతమంది నేతలు తెలిపారు. దూర ప్రాంత జిల్లాలతో పాటు దగ్గర ఉన్న జిల్లాల వారు కూడా కొంత ఆలస్యంగా రావడం వల్ల ట్రాఫిక్‌లో చిక్కుకునే పరిస్థితి ఎదురైనట్లు వారు భావిస్తున్నారు. సభకు మరోక రోడ్డును వేస్తే ట్రాఫిక్ సమస్య తగ్గేదని ఎక్కువ మంది నేతలు అభిప్రాయపడ్డారు. సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొన్నట్లు వారు తెలిపారు. జిల్లా నేతలు మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్త, షకీల్, బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్‌రెడ్డి, గంపగోవర్ధన్, హన్మంత్‌షిందే, ఏనుగు రవీందర్‌రెడ్డిలు జనాన్ని తరలించడంలో ముందున్నారు. బాల్కొండ ఎమ్మెల్యే, మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి వారం రోజుల పాటు అన్ని తానై వ్యవహరించి సభ విజయవంతమయ్యే విధంగా చూశారు. సీఎం సైతం ఆయనను మెచ్చుకోవడంతో బాల్కొండ నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో జోష్ కనిపించింది.



వేదిక పై నుంచి అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

ముఖ్యమంత్రి సభకు

భారీగా తరలివచ్చిన జనం

- కిక్కిరిసిపోయిన పోచంపాడ్.. రోడ్లన్నీ జామ్
- ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించిన హోంమంత్రి నాయిని

ఆర్మూర్: నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద గురువారం నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి రైతులు, టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. బహిరంగ సభకు పెద్దఎత్తున జనాన్ని తరలించడానికి టీఆర్ఎస్ నాయకులు సన్నాహాలు చేశారు. టీఆర్ఎస్ నాయకుల అంచనాకు మించి రైతులు తరలివచ్చారు. దూరప్రాంతాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో వచ్చారు. ఉదయం 10 గంటల నుంచే ప్రజల రాక ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు సభాస్థలి పూర్తిగా నిండిపోయింది. ముఖ్యమంత్రి ప్రసంగం ముగిసిన తర్వాత కూడా జనాలు వస్తూనే ఉన్నారు. టెంట్లు వేయనందున చెట్లకింద కూర్చున్నారు. సభ ప్రారంభం కావడంతో ఒక్కసారిగా తరలివచ్చారు. నిజామాబాద్ జిల్లా ప్రజలతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా భారీగా వచ్చారు. ఎక్కువ బస్సులలోనే వచ్చారు. ముఖ్యమంత్రి సభ ముగిసిన తర్వాత ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. పోచంపాడ్ నుంచి ముప్కాల్ బైపాస్ వరకు సుమారు 10 కిలో మీటర్లు, నిర్మల్ జిల్లా వైపు సుమారు 10 కిలో మీటర్లు వాహనాలు నిలిచిపోయాయి. సభాస్థలి నుంచి జాతీయ రహదారి వరకు రావడానికే సుమారు రెండు గంటల సమయం పట్టింది. జాతీయ రహదారి మీద కూడా గంటల కొద్ది వాహనాలు నిలిచిపోయాయి. యూటర్న్‌ల వద్ద మరీ ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది.



ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న రాష్ట్ర హోంమంత్రి నాయిని

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు రాష్ట్ర హోంమంత్రి ప్రయత్నం..

సభకు అంచనాలను మించి జనం రావడంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పోలీసులతో కాలేదు. దీంతో హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేశారు. ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన మంత్రి వాహనం దిగి కొద్దిసేపు రోడ్డుమీద నిలుచుని వాహనదారులకు సూచనలు చేశారు.



రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అవడంతో వెనుదిరుగుతున్న మంత్రి కేటీఆర్

సభాస్థలికి రాకుండానే వెనుదిరిగిన మంత్రి కేటీఆర్..

ట్రాఫిక్ సమస్య వల్ల రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సభాస్థలికి రాకుండానే వెనుదిరాగారు. ట్రాఫిక్‌తో సభాస్థలికి చేరుకోలేకపోయారు. ఆయన పోచంపాడ్ చౌరస్తా వరకు వచ్చే సరికే ముఖ్యమంత్రి ప్రసంగం కొనసాగుతోంది. దీంతో ఆయన చౌరస్తా నుంచి వెనుదిరిగిపోయారు. దూరప్రాంతాల నుంచి వచ్చినవారు సైతం సభాస్థలికి రాకుండానే వెనుదిరిగారు. ఆర్మూర్ నుంచి పెద్ద సంఖ్యలో వాహనాలు వెనక్కి తిరిగిపోయాయి. మరికొన్ని వాహనాలు లోపలికి వెళ్లడానికి అవకాశం దొరకలేదు.

ఊపిరి పీల్చుకున్న నిర్వాహకులు..

ఎలాంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి సభ విజయవంతం కావడంతో నిర్వాహకులు ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యమంత్రి నిజామాబాద్ జిల్లా పర్యటన ఖరారైనప్పటి నుంచి స్థానిక ఎమ్మెల్యే, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి స్థానికంగా ఉండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సభ విజయవంతానికి తీవ్రంగా కృషి చేశారు. సరైన స్థలం దొరకనందున అతిథిగృహం పక్కన సభాస్థలం ఖారారు చేశారు. అక్కడ అంతా రాగడి నేల ఉంది. కొద్దిపాటి వర్షం పడినా బురదగా మారేది. బుధవారం నిజామాబాద్‌లో భారీ వర్షం కురిసింది. కానీ పోచంపాడ్‌లో వర్షం కురవలేదు. బుధవారం వర్షం కురిసి ఉంటే ఇబ్బందయ్యేది.

కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వీపీఆర్..

ముఖ్యమంత్రి సభకు జన సమీకరణ చేసిన ఉత్తర తెలంగాణ జిల్లాల ఎమ్మెల్యేలకు, హాజరైన రైతులు, పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే, వేముల ప్రశాంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.


సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

స్వచ్ఛత దిశగా అడుగులు!


కామారెడ్డి జిల్లా సరంపల్లిలో నిర్మించిన మరుగుదొడ్డి

- మరుగుదొడ్ల నిర్మాణంలో ముందంజలో ఉభయ జిల్లాలు
- రాష్ట్ర స్థాయిలో టాప్10లో నిలిచిన నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు
- కామారెడ్డిలో 112 గ్రామాల్లో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి

ఆంధ్రజ్యోతి-కామారెడ్డి: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు స్వచ్ఛత దిశగా అడుగులు వేస్తున్నాయి. శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణంలో ఉభయ జి ల్లాలకు కేంద్ర ప్రభుత్వం ర్యాంకులు ఇచ్చింది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు ముందంజలో ఉన్నట్లు కేంద్రం నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. జాతీయ స్థాయితో పాటు రాష్ట్ర స్థాయిలోనూ ఉభయ జిల్లాలకు ర్యాంకులు వచ్చాయి. రాష్ట్ర స్థాయిలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు టాప్-10లో నిలిచాయి. శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణంలో నిజామాబాద్ జిల్లా 6వ స్థానంలో, కామారెడ్డి జిల్లాకు 7వ స్థానాలు లభించాయి. జాతీయ స్థాయిలో ఉభయ జిల్లాలు వరుసగా 220, 227 స్థానాలను దక్కించుకున్నాయి.

బహిరంగ మలవిసర్జన లేని జిల్లాలుగా నిజామాబాద్,కామారెడ్డి

దేశంలో బహిరంగ మలవిసర్జన నివారణకు స్వచ్ఛభారత్ పేరిట కేంద్ర ప్రభుత్వం ఇంటింటికీ మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుతోంది. బహిరంగ మలవిసర్జన లేని జిల్లాలలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి. స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణంలో కామారెడ్డి నిజామాబాద్ జిల్లాలకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. బహిరంగ మలవిసర్జన వల్ల ప్రజలు అనేక అనారోగ్య సమస్యల పాలవతున్నారని గుర్తించిన ప్రభుత్వం ప్రతీ కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించింది. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. బహిరంగ మలవిసర్జన వల్ల అనార్థాలను ప్రజలకు వివరించారు. దీంతో ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు. ఉభయ జిల్లా ప్రజలు వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు నిర్మించుకుని ఆదర్శంగా నిలిచారు.

రాష్ట్ర స్థాయిలో టాప్-10లో ఉభయ జిల్లాలు

శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణంలో దేశంలోని జిల్లాలు ఏప స్థానంలో ఉన్నాయో కేంద్ర ప్రభుత్వం ఓ జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు రాష్ట్ర స్థాయిలో టాప్-10లో నిలిచాయి. రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ ఇరు జిల్లాలకు ర్యాంకులు లభించాయి. స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణంలో ఇరు జిల్లాలకు గుర్తింపు లభించింది. బహిరంగ మల విసర్జన లేని జిల్లాల్లో ఇరు జిల్లాలకు చోటు దక్కింది. రాష్ట్ర స్థాయిలో నిజామాబాద్ జిల్లా 6వ స్థానంలో నిలువగా జాతీయ స్థాయిలో 220వ స్థానంలో ఉంది. కామారెడ్డి జిల్లా రాష్ట్ర స్థాయిలో 7వ స్థానంలో ఉండగా, జాతీయ స్థాయిలో 227వ స్థానంలో నిలిచింది.

ప్రతీ కుటుంబానికి మరుగుదొడ్డి..

45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు					
		15) డి	24) ఎ	33) ఎ	42) సి
		16) ఎ	25) సి	34) ఎ	43) డి
1) ఎ	8) డి	17) సి	26) డి	35) సి	44) డి
2) బి	9) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
3) సి	10) బి	19) డి	28) సి	37) డి	46) ఎ
4) బి	11) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
5) ఎ	12) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
6) డి	13) సి	22) బి	31) బి	40) డి	49) సి
7) సి	14) బి	23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

● డిచ్‌పల్లిలో మొక్కలు నాటిన ఎమ్మెల్యేలు



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యేలు

డిచ్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త, బోధన్ ఎమ్మెల్యే షకీల్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిలు కోరారు. హరితహారంలో భాగంగా ఖిల్లా డిచ్‌పల్లి గ్రామ శివారులో 30 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో వారు మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ కులాచారి దివ్యదినేష్, ఎంపీపీ ఇందిర, రామాలయ కమిటీ చైర్మన్ మారుపాక సాయిలు, సర్పంచ్ రూప్‌సింగ్, మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో సురేందర్, ఉపసర్పంచ్ ప్రతాప్, ఎంపీటీసీ లింబాద్రి, పీడీ వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, వీడీసీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శం

ఆదర్శానికి నిదర్శనం

నర్సింగ్‌పల్లి ప్రభుత్వ పాఠశాల

● ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్య
● విద్యార్థులతో కళకళలాడుతున్న ప్రభుత్వ పాఠశాల ● క్రమశిక్షణతో విద్యాబోధన



నర్సింగ్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామం ఆదర్శానికే నిదర్శనంగా నిలిచింది. ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యార్థులకు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు విద్యాబోధనలు చేస్తున్నారు. గ్రామానికి చెందిన సుమారు 194 మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలకు వెళ్లేవారు ఇప్పుడు గ్రామాభివృద్ధి కట్టు బాట్లకు అను గుణంగా పిల్లలు ప్రైవేటు పాఠశాలకు మానేసి విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుంటున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో వేల రూపాయల ఫీజులు చెల్లించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఇప్పుడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలు చదువుకో వడం పట్ల సంతోషంగా వ్యక్తం చేస్తున్నారు. యూకేజీ, ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు ఇంగ్లీష్, తెలుగు మీడియం ఉపాధ్యాయులు విద్యాబోధనలు చేస్తున్నారు. ఈ పాఠశాలలో గత రెండు సంవత్సరాల నుంచి విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు. గతంలో 52 మంది విద్యార్థులు చదువుకునే వారు. ఇప్పుడు 194 మంది విద్యార్థులు పాఠశాలలో చేరడం వల్ల విద్యార్థుల సంఖ్య 45 మంది చేరుకుంది. నాలు గు ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు మరో ఏడు ప్రైవేటు ఉపాధ్యాయులచే విద్యార్థులకు విద్యా బోధనలు చేస్తున్నారు. పిల్లలందరికి చక్కటి మధ్యాహ్న భోజన సౌకర్యా న్ని కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థుల సంఖ్య పెరగడంతో గ్రామాభివృద్ధి సహకారంతో మరో ఐదు అదనపు గదులను నిర్మించారు. పాఠశాలకు అయ్యే ఖర్చు గ్రామాభివృద్ధి ఖర్చు చేస్తుంది. గ్రామానికి చెందిన ఏఒక్కరు కూడా ప్రైవేటు పాఠశాలకు వెళ్లవద్దని కట్టుబాట్లను చేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు గోవర్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు, విద్యార్థులకు చక్కటి విద్యా బోధనలు చేస్తున్నారు. సాయంత్రం 4గంటలకు పాఠశాల అయిపోయిన మరోగంటసేపు విద్యార్థులకు ట్యూషన్ ఏర్పాటు చేసి విద్యార్థులు హోంవర్క్ అయ్యేంత వరకు ఇద్దరు ఉపాధ్యాయులను ఏర్పాటు చేశారు. గ్రామంలో అనేక మంది పేద విద్యార్థులే ఉండడం వల్ల గ్రామాభివృద్ధి చక్కటి నిర్ణయం తీసు కొని అందరికి న్యాయం జరిగే విధంగా నిర్ణ యాలు తీసుకోవడం సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. గ్రామం అందరికి ఆదర్శంగా నిలవడానికి కారణం ఓ మహానుభావుడు మాఊరిలో పుట్టడమే కాకుండా అం దరికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి నర్సింహారెడ్డి అని గ్రామస్తులు వివరించారు. నర్సింహారెడ్డి, దిల్ రాజ్ వారి కుటుంబ సభ్యులందరూ కలిసి గ్రామంలో ఇందూరు తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారన్నారు.



విద్యార్థులకు బోధన చేస్తున్న ఉపాధ్యాయురాలు

ఉపాధి హామీ పనులను పరిశీలించిన కేంద్ర అధికారుల బృందం



మండల అధికారులతో సమీక్షిస్తున్న కేంద్ర ఆడిట్ అధికారులు

సిరికొండ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను కేంద్ర ప్రభుత్వ ఆడిట్ అధికారులు ప్రహ్లాద్‌సింగ్, శర్మాజీ బృందం గురువారం మండలంలోని చిన్నవాల్గోట్, కొండపూర్, హొన్నాజిపేట్ గ్రామాల్లో పరిశీలించారు. చిన్నవాల్గోట్ గ్రామంలో చేపట్టిన ఫాంఫండ్, డంపింగ్ యార్డు, మట్టి రోడ్డు పనులతో పాటు గత ఏడాది నాటిన మొక్కల వివరాలను మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు. తమ తమ వ్యవసాయ భూముల్లో తక్కువ ఖర్చుతో ఫాంఫండ్‌లతో నీటి నిలువ చేసుకోవడం వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. విద్యుత్ లేని సమయంలో నిలువ చేసిన నీటిని పంటలకు వదులుకుంటే చాలా లాభం కలుగుతుందని కేంద్ర అధికారులు రైతులకు సూచించారు. గ్రామంలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తే ప్రజలకు ఏలాంటి అంటు వ్యాధులు సోకవని వారు సూచించారు. కొండాపూర్‌లో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. హొన్నా జిపేట్ గ్రామంలో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులను పరిశీలించారు. వారి వెంట ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఈవోపీఆర్డీ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ జయంత్‌రావు, ఎన్ఆర్ఈజిఎస్‌ఏ పీడీలు వినయ్‌కుమార్, నారాయణ, ఏపీవో మల్లేష్, ఈ.సీ సాగర్, టీఏలు ప్రవీణ్, రాము, . దనంజయ, పంచాయతీ కార్యదర్శులు నవీన్‌గౌడ్, సాగర్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కస్తూర్బా విద్యార్థిని ఎంపిక

బాల్కొండ: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయానికి చెందిన ఆర్. గౌతమి రాష్ట్ర స్థాయి షాట్‌పుట్ అండర్-16 విభాగంలో ఎంపిక అయిందని పాఠశాల ప్రత్యేక అధికారిణి చైతన్య శాంతి తెలిపారు. గత నెల 29న నిజామాబాద్ నాగారం మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ నెల 12, 13 తేదీలలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే పాల్గొననుందని పీఈటి స్రవంతి తెలిపారు.

కవులు సమాజానికి కాపలాదారులు

● తెలంగాణ రచయితల వేదిక కవి సమ్మేళనంలో వక్తలు

కామారెడ్డి టౌన్: కవులు సమాజానికి, ప్రజల కలలకు కాపలాదారులని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో గురువారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తెరవే జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్, కవులు, రచయితలు సుమిత్రా నంద్, డాక్టర్ ఎస్‌కేరషీద్, రామమూర్తి, గంగాప్రసాద్ మాట్లాడుతూ, సమాజంలో అన్యాయాన్ని రూపుమాపే క్రమంలో కవుల కలాలు నిజాయితీ, నిబద్ధతను చాటాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన నిలిచి రచనలు చే సినప్పుడే ఆ కవి సమాజ హృదయంలో నిలుస్తాడన్నారు. కవిత్వం ఒక సామాజిక బాధ్యతని వారీ సందర్భంగా పేర్కొన్నారు. కవి క్రాంతిదర్శిగా సమాజాన్ని దర్శించి, మార్గనిర్దే శం చేయాలన్నారు. నాగభూషణం, పీతాంబర్, రాంచంద్రం, శేషారావు, తిరుపతిరావు, బు క్‌ఫెయిర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

'సమాజంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమైనది'



ప్రవచనం చేస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్ : సమాజంలో మానవ సంబంధాలను పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమైనదని స్వామి బ్రహ్మానంద సరస్వతీ ప్రవచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కసాబ్‌గల్లిలో గల ఆర్యసమాజ్‌లో జరుగుతున్న వర్షేష్టి యాగంలో ఆయన భక్తులనుద్దేశించి ప్రవచనం చేశారు. సమాజంలో మానవుని స్థితి ఎంతో ఉన్నతమైనదని దానిని తనకుతానే స్థితిని తక్కువ చేసుకుంటున్నాడన్నారు. చిన్నప్పటి నుంచే తల్లిదండ్రులు ఆధ్యాత్మికం వైపుగా పిల్లలను నడిపించినప్పుడు దివ్యమానవ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు సమాజంతో ఏవిధంగా ఉండాలో పిల్లలకు తెలియజేయాలని అన్నారు. ఆధ్యాత్మిక భావాలతో లాభాన్ని, మానసిక ఉన్నతి లభిస్తుందని అన్నారు. అంతకముందు ఆచార్య వేదమిత్ర సమక్షంలో వర్షేష్టి యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్క అంజయ్య, మల్లిఖార్జున్, వేములక్రాంతికుమార్, చక్రాల నారాయణ, వర ప్రసాద్, చిన్నయ్య, రుద్రాగౌడ్, రాజు, ప్రనవ్‌కుమార్ ఆర్య, ధనాలకోటి వెంకట నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

12 నెలల్లో పునరుజ్జీవ పనులు పూర్తి

◆ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు

ఆర్మూర్/నందిపేట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం పనులను 12 నెలల్లో పూర్తి చేస్తామని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ సాక్షిగా మూడు షిఫ్టులు పని చేసి పనులు వెంటనే పూర్తి చేసి ఎస్సారెస్పీని నింపుతామని మంత్రి తెలిపారు. తెలంగాణ వచ్చే ఏం వస్తది అని ప్రశ్నించిన వారికి కనువిప్పు కలిగించడానికే పునరుజ్జీవన పథకం చేపడుతున్నామన్నారు. ఉత్తర తెలంగాణ రైతుల ఊపిరి ని నిలబెట్టడానికి ఈ పథకం ఉపయోగ పడు తుందని మంత్రి తెలిపారు. సీఎం కేసీఆర్ ఒక రైతుగా, ఇంజనీరుగా ఆలోచించి అతి తక్కువ ఖర్చు, ముంపు, సమయం, నిధులతో ఎక్కువ ఆయకట్టుకు సాగు అందించడానికి ప్రాజెక్టులను చేప డుతున్నట్లు హరీష్ రావు వివరించారు. దీనికి కర్త, కర్మ, క్రియ కేసీఆరే అని అన్నారు. దవలేశ్వరం ఆనకట్టును బ్యారేజీగా మార్చి ఆంధ్రా ప్రాంతం వారు నీటిని వాడుకున్నట్లే సుంకేసుల, సదర్ మాట్‌లను వరద కాలువను బ్యారేజ్‌లుగా మార్చి తాగు నీరు అందిస్తామని మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఆంధ్రానేతల పాలనలో ఎడుమ కాలువ, ఆర్డీఎస్ ద్వారా నీళ్లు రాలేవని, ఈ పథకం పూర్తి అయితే రైతులకు రెండు పంటలకు నీరు ఇస్తామని అన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఎస్సారెస్పీని నింపి లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందిస్తామని ఆలోచించలేదని, కేసీఆర్ మాత్రమే ఎటువంటి రీ డిజైన్ లేకుండా నీళ్లు ఇవ్వడానికి సిద్ధపడినట్లు గుర్తు చేశారు. అపర భగీరథుడు కేసీ ఆర్‌పై నమ్మకంతో 40 డిగ్రీల ఎండలో సభకు వచ్చారంటే ప్రభుత్వంపై ఎంత ధీమాగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఆయనపై భరోసాతోనే రైతులు స్వచ్ఛందంగా ఈ సభకు ఇంకా తరలివస్తున్నారని హరీష్‌రావు తెలిపారు.


మాట్లాడుతున్న మంత్రి హరీష్ రావు

అన్ని రంగాల ప్రజల అభివృద్ధి..

◆ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల



మాట్లాడుతున్న మంత్రి అల్లోల

రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. 200 కిలో మీటర్ల దూరం నుంచి నీటిని లిఫ్ట్ చేసి ఎస్సారెస్పీని నింపుతామని తెలిపారు. 8, 9 టీఎంసీలు ఉన్న నీటి సామర్థ్యం 80 నుంచి 90 టీఎంసీలకు చేరుతుందని ఇలా జరిగితే ముఖ్యంగా ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల్, కొమురంభీం జిల్లాలు సస్యశ్యామలం అవుతాయని మంత్రి వివరించారు. పాత లిఫ్ట్‌లకు మరమ్మతులు చేపట్టి వాటి పరిధి కింద ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని అన్నారు. త్వరలోనే గడ్డెన్న, స్వర్ణ, సాగర్ మాట్‌కు కాళేశ్వరం నీటితో కళకళ లాడుతాయని మంత్రి చెప్పారు.

కోటి ఎకరాలకు నీరందించడమే లక్ష్యం..

◆ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం

రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టుల రూప కల్పన చేశారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, రాష్ట్ర మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, ఈటల రాజేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావ్, మహేందర్ రెడ్డి, జోగు రామన్న, జగదీశ్వర్ రెడ్డి, ఎంపీలు కల్వకుంట్ల కవిత, బాల్క సుమన్, బీబీ పాటిల్, ప్రభాకర్ రెడ్డి, గడ్డం నగేష్, వినద్ కుమార్, రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్, ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్, ఢిల్లీ ప్రభుత్వ విప్ వేణుగోపాల చారి, ఎమ్మెల్యేలు ఆశన్నగారి జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్ గుప్తా, షకీల్, హన్మంత్ షిండే, ఏనుగు రవీందర్ రెడ్డి, తీగల కృష్ణా రెడ్డి, రసమయి బాలకిషన్, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, రమేష్, దివాకర్‌రావ్, కోనేరు కోనప్ప, విద్యాసాగర్ రావ్, మర్రి జనార్ధన్ రెడ్డి, బొడిగె శోభ, పుట్ట మధు, రేఖా నాయక్, చింత ప్రభాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావ్, కొండ సురేఖ, ఎమ్మెల్సీలు వీజి గౌడ్, డాక్టర్ భూపతి రెడ్డి, రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, నారదాసు లక్ష్మణ్‌రావు, భానుప్రకాష్ రావ్, ఫరీదుద్దీన్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పురానం సతీష్, టీఎస్ డైరీ చైర్మన్ లోక బాపురెడ్డి, టీఎస్ఎండీసీ చైర్మన్ సుభాష్‌రెడ్డి, జడ్పీ చైర్మన్లు ధపేదర్ రాజు, తుల ఉమ, శోభారాణి, మహిళా విభాగం అధ్యక్షురాలు సుధారాణి, మాజీ మంత్రులు వినోద్, లక్ష్మీకాంత్‌రావ్, మాజీ ఎంపీపీలు రమేష్ రాథోడ్, వివేక్, నగర మేయర్ ఆకుల సుజాత, డీసీఎమ్మెస్ కుతుబుద్దీన్, జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, నాయకులు రామ్‌కిషన్ రావు, బి.విఠల్‌రావు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంటీసీలు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న మంత్రి పోచారం

సీఎం సభకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం

◆ ఒకరి మృతి.. పలువురికి తీవ్ర గాయాలు ◆ క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి పోచారం



క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి పోచారం (ఇన్‌సెట్లో) మృతుడు చందర్

నిజామాబాద్(ఖిల్లా): నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ ప్రాజెక్ట్ వద్ద నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు వెళ్తుండగా ఆర్మూర్ మండలం అంకాపూర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వర్ని మండలం శంకోర గ్రామానికి చెందిన రైతు చందర్ మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. అంకాపూర్ వద్ద లారీ (టైర్) చక్రం ఊడిపోయింది. ఊడిపోయిన చక్రం దూసుకొచ్చి చందర్‌పై పడింది. ఈ ఘటనలో చందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. చందర్‌తో పాటు ఉన్న మరో ముగ్గురు రైతులకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వీరు చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచా రం శ్రీనివాస్‌రెడ్డి క్షతగాత్రులను పరామర్శించారు. మృతి చెందిన చందర్ కటుంబానికి టీఆర్ ఎస్ పార్టీ ద్వారా రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని మంత్రి తెలిపారు.

సీఎం సభ సైడ్‌లైట్స్

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరద కాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద నిర్మించే పునరుజ్జీవ పైలాన్ ఎదుట సీఎం కేసీఆర్ భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, ఎంపీ కవిత, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి చిత్రపటాలు చూపరులను ఆకర్షించేలా ఏర్పాటు చేశారు.

◆ ముఖ్యమంత్రి రాక ముందు మంత్రి హరీష్ రావు, ఈటెల రాజేంధర్ పైలాన్‌ను పరిశీలించారు. కేసీఆర్ వచ్చే ముందు ఏర్పాట్లను పరిశీలించారు.

◆ రాజ్యసభ సభ్యుడు డి. శ్రీనివాస్ పైలాన్ వద్దకు వచ్చేందుకు ప్రయత్నించగా పోలీస్ సిబ్బంది అక్కడే నిలిపివేశారు. ఆయనకు ప్రత్యేకండా కుర్చీ వేసి కూర్చోబెట్టారు.

◆ సీఎం కేసీఆర్ పైలాన్ ఆవిష్కరణ చేసేందుకు 11:31 నిమిషాలకు ప్రాజెక్టుపైకి చేరుకున్నారు. మంత్రులు ఆయనకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

◆ 11:36 నిమిషాలకు పునరుజ్జీవన పథకం పనులను మట్టి తవ్వి ప్రారంభించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి 11:45 నిమిషాలకు పైలాన్‌కు ఆవిష్కరించారు. 11:56 నిమిషాలకు పోచంపాడ్ సభాస్థలికి బయలుదేరి వెళ్లారు.

పునరుజ్జీవ పథకం పంప్ హౌస్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి హరీష్ రావు

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం కోసం నిర్మించే పంపౌజ్ స్థలాన్ని గురువారం భారీ నీటి పారుదలశాఖ మంత్రి హరీష్ రావు పరశీలించారు. నిర్మాణం చేపట్టే విధానం, ఎంత ఎత్తులో చేపట్టే వీలుంటుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసే పైలాన్‌ను పరిశీలించిన అనంతరం వరద కాలువ హెడ్ రెగ్యులేటర్‌పైకి ఎక్కి వరద కాలువను పరిశీలించారు. రివర్స్ పంపింగ్ చేపడితే కాలువ నీటితో నిండి సాగుకు ఇబ్బందులు ఉండవని ఆశాభావం వ్యక్తం చేశారు. పంపింగ్ చేసే విధానాన్ని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పైలాన్ వద్ద ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని పరిశీలించారు. పునరుజ్జీవ పథకం మ్యాప్‌ను పరిశీలించగా అధికారులు ఆయనకు పథకం నిర్మాణం, పంపులు ఏర్పాటు చేసే విధానాన్ని వివరించారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, షకీల్, ఏనుగు రవీందర్, రేఖానాయక్ తదితరు లు ఉన్నారు.


వరద కాలువను పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు

రోడ్లు మంజూరు చేయాలని కటౌట్ ఎక్కిన ఆదిలాబాద్ జిల్లా సర్పంచ్, మరో యువతి

బాల్కొండ: నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ సభలో ఏర్పాటు చేసిన భారీ కటౌట్ ఎక్కి ఆదిలాబాద్ జిల్లా కడెం మండలం గంగాపూర్ సర్పంచ్ చంద్రవాస్ హల్‌చల్ చేశారు. మూడేళ్లయినా తమ గ్రామంలో రోడ్లు మంజూరుకు నోచుకోలేదని డిమాండ్ చేస్తూ సీఎం సభలో ప్రసంగిస్తుండడానే ఆయన కటౌట్ ఎక్కారు. సీఎం ప్రసంగం ముగించుకుని హెలీప్యాడ్ వద్దకు చేరుకునేలోపు గమనించిన రోప్ పార్టీ, పోలీసులు కిందకు దింపేందుకు నచ్చజెప్పారు. తనకు హామీ ఇచ్చేంత వరకు దిగబోనని భీష్మించు కూర్చున్నారు. చివరికి పోలీసులు పైకిఎక్కి అతన్ని కిందికి దింపారు.

ఇంటి కోసం యువతి..

నిరుపేద కుటుంబమైన తమకు ప్రభుత్వం సొంత ఇంటిని నిర్మించాలని సభా ప్రాంగణంలో ఉన్న కటౌట్ ఎక్కి పోచంపాడ్‌కు చెందిన యువతి విజయలక్ష్మీ కొద్దిసేపు నిరసన తెలిపింది. ఎన్నో ఏళ్లుగా తమకు ఇల్లు లేక అద్దె గృహంతో జీవితం వెల్లదీస్తున్నానని కంటతడి పెట్టుకుంది. అయితే పోలీస్ సిబ్బంది ఆమెకు న్యాయం చేస్తామని న చ్చచెప్పి కిందికి దింపారు. ప్రభుత్వ తమ కుటుం బాన్ని ఆదుకోవాలని కన్నీరుమున్నీరుగా విలపిం చింది. అనంతరం మహిళా కానిస్టేబుళ్ల ఆ యువతిని తీసుకెళ్లారు.


సభా ప్రాంగణంలో కేసీఆర్ కటౌట్ ఎక్కిన ఆదిలాబాద్ జిల్లా గంగాపూర్ సర్పంచ్ చంద్రవాస్


కిందకు దించుతున్న కానిస్టేబుల్


మాట్లాడుతున్న విజయలక్ష్మీ

సాయిబాబా ఆలయంలో 17న లక్ష పుష్పార్చన

నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవ నగర్ సాయిబాబా ఆలయంలో ఈనెల 17 లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ వి.సుదర్శన్ రావు తెలిపారు. గురువారం సాయిబాబ ఆలయంలో లక్ష పుష్పార్చన కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ సుదర్శన్ రావు మాట్లాడుతూ.. సాయిబాబా ఆలయంలో ఈ నెల 17న గురువారం ఉదయం శ్రావణమాస ప్రత్యేక పూజా కార్యక్రమము, ఉదయం 5 గంటలకు గణపతి హోమం, ఉదయం 6.30 గంటలకు అష్టోత్తర శతకలాషాభిషేకం, ఉదయం 9.30 గంటలకు లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇంటర్వ్యూ

ప్రైవేటుకు దీటుగా విద్యా బోధన



గోవర్ధన్‌రెడ్డి, హెచ్‌ఎం, మోపాల్

ఆంధ్రజ్యోతి: పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు చదువుకుంటున్నారు?
హెచ్‌ఎం: పాఠశాలలో 246 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.
ఆంధ్రజ్యోతి: పాఠశాలలో ఇంగ్లీష్, తెలు గు మీడియం చెపుతున్నారా?
హెచ్‌ఎం: పాఠశాలలో ఇంగ్లీష్, తెలుగు మీడియంలో విద్యాబోధన చేస్తున్నాం.
ఆంధ్రజ్యోతి: పభుత్వ ఉపాధ్యాయులు ఎంత మంది, ప్రైవేటు ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారు?
హెచ్‌ఎం: పాఠశాలలో నలుగురు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఏడుగురు ప్రైవేటు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు.
ఆంధ్రజ్యోతి:పాఠశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు ఉన్నాయా?
హెచ్‌ఎం: విద్యార్థులకు సరిపడా తరగతి గదులను గ్రామాభివృద్ధి కమిటీ నిర్మించింది.
ఆంధ్రజ్యోతి: మధ్యాహ్న భోజనాన్ని మీరు తనిఖీ చేస్తున్నారా?
హెచ్‌ఎం: మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్నాం.
ఆంధ్రజ్యోతి: మీ పాఠశాలలో ఎన్ని తరగతులు నిర్వహిస్తున్నారు?
హెచ్‌ఎం: యూకేజీ, ఎల్‌కేజీ నుంచి ఐదో తరగతి వరకు విద్యా బోధన చేస్తున్నారు. - మోపాల్

‘టీఆర్‌ఎస్ పార్టీ ఏజెంట్లుగా మారిన ప్రభుత్వ అధికారులు’

డిచ్‌పల్లి: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద పునరుజ్జీవ పథకం ప్రారంభానికి టీఆర్‌ఎస్ కార్యకర్తలను తరలిం చడానికి కొందరు ప్రభుత్వ ఉన్నతాధికారులు టీఆర్‌ఎస్ పార్టీ ఏజెంట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కొమ్మోజి రమణ అన్నారు. గురువారం విశ్వవిద్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోచంపాడ్‌లో జరిగిన ముఖ్యమంత్రి బహిరంగ సభకు కార్యకర్తలను తరలించడానికి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని ప్రైవేటు పాఠశాల, కళాశాలల బస్సులను పంపించాలని డీటీవో హుకూం జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ సభ వల్ల విద్యాసంస్థలను సెలవు ప్రకటించి విద్యార్థులకు అసౌకర్యాన్ని గురి చేసిన ట్రాన్స్‌పోర్ట్ అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో సతీష్‌రెడ్డి, మురళిమోహన్, సీతారాం నాయక్, సతీష్, రవి, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభకు తరలివెళ్లిన గులాబీ శ్రేణులు



మెంట్రాజ్‌పల్లి నుంచి సీఎం సభకు తరలివెళ్తున్న డిచ్‌పలి నాయకులు



పోచంపాడ్‌కు తరలివెళుతున్న పడకల్ గ్రామస్థులు

నిజామాబాద్ రూరల్: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పునరుజ్జీవ కార్యక్రమానికి రూరల్ మండలంలోని గ్రామాల నుంచి టీఆర్‌ఎస్ కార్యకర్తలు తరలివెళ్లారు. గురువారం ఉదయం నుంచే కార్యకర్తలను నేతలు పలు వాహనాల్లో తరలించారు. గుండారం, కొత్తపేట, ముబారక్‌నగర్, గూపన్‌పల్లి, మాధవనగర్, ఖానాపూర్, కాలూరు, కొండూరు గ్రామాల నుంచి ప్రైవేటు పాఠశాలలకు చెందిన బాస్సులు, వ్యాన్లలో పెద్ద ఎత్తున కార్యకర్తలను, ప్రజలను పెద్ద ఎత్తున పోచంపాడ్‌కు తరలించారు. మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు సంతోష్ నేతృత్వంలో సర్పంచ్‌లు మోహన్, అశోక్, గంగాధర్, పెద్దులు, పద్మావతి, మీన, లక్ష్మీ ర్యాలీగా తరలివెళ్లారు.

..డిచ్‌పల్లి నుంచి

డిచ్‌పల్లి: ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ సభకు వస్తుండటంతో డిచ్‌పల్లి, ఇందల్వాయి నుంచి పెద్దసంఖ్యలో టీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఆర్మూర్ తరలివెళ్లారు. ఒక్కో గ్రామానికి ఒక్కో బస్సు చొప్పున 23 గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మెంట్రాజ్‌పల్లి జాతీయ రహదారిపై డిచ్‌పల్లి నుంచి వస్తున్న వాహనాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ కులాచారి దివ్యదినేష్ స్వాగతం పలికారు. ఆమెవెంట టీఆర్‌ఎస్ పార్టీ ప్రతినిధులు దినేష్, కృష్ణ, నర్సయ్య, మహేందర్, శ్యామ్‌రావు, శ్రీనివాస్‌రావు, ప్రతాప్‌రెడ్డి, మారుపాక సాయిలు, రూప్‌సింగ్, సురేందర్ కార్యకర్తలు వాహనాల్లో ఆర్మూర్ తరలివెళ్లారు.

ధర్పల్లి: మండలం నుంచి సీఎం సభకు భారీగా గురువారం తరలివెళ్లారు. ప్రతి గ్రామం నుంచి బస్సులు, ద్విచక్రవాహనాలు, కార్లలో తరలివెళ్లారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి రైతులు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కిశోర్‌రెడ్డి, ఎంపీటీసీలు సరోజనలింగం, సుజావుద్దీన్, మోహన్‌లాల్, మురళీ గౌడ్, సర్పంచులు భూమేష్, శర్వన్, మహిపాల్‌యాదవ్, సంతోష్, సుమలత, రవి, యమునబాయి, టీఆర్‌ఎస్ నాయకులు మిట్టపల్లి గంగారెడ్డి, పుప్పాల సుభాష్, మల్లికార్జున్, రాజ్‌పాల్, నడ్పిగంగారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు వెళ్లారు.

ఇందల్వాయి మండలం నుంచి ధర్పల్లి ఎంపీపీ ఇమ్మడిగోపి ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్ శ్రేణులు, రైతులు, యువకులు, గిరి జనులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.

మోపాల్ నుంచి ..

మోపాల్: మోపాల్ టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యామముత్యంరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బస్సులు, కార్లలో తరలివెళ్లారు. మండలంలోని మోపాల్, మంచిప్ప, సిర్పూర్, న్యాల్‌కల్, బాడ్సి, ముదక్ పల్లి, కంజర్, కులాస్‌పూర్, బోర్గాం(పి), ఠాణాకుర్దు గ్రామాల నుంచి సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్‌ఎస్ నాయకులు సభకు తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో టీఆర్‌ఎస్ నాయకులు నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రావు, ఉమాపతిరావు, దండునర్సయ్య, డి.కిశోర్‌రావు, భూమయ్య, సర్పంచులు చిలుకసాయిలు, సాయిరెడ్డి, రాజకిషన్, గుత్పరఘు, సత్యనారాయణ, బున్నె రవీందర్, గాంధారి శ్రీనివాస్, సుమన్, దశగౌడ్, సీహెచ్ హన్మాండ్లు, ఎర్రన్న, అభిలాష్, సుదర్శన్, తదితరులు ఉన్నారు.

పోచంపాడ్‌లో..

జక్రాన్‌పల్లి: మెండోర మండలం పోచంపాడ్‌లో గురువారం జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు, రైతులు, టీఆర్‌ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఎంపీపీ అప్పల పెద్ద రాజన్న, జడ్పీటీసీ తనూజరెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు భోజన్న, సర్పంచ్‌లు నర్సారెడ్డి, లక్ష్మీ, శేఖర్, గంగాధర్, తిరుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గాజుల సవిత, ఎంపీటీసీలు దీకొండ శ్రీనివాస్, సుజాత, కుంచల రాజు, గుత్ప లిఫ్ట్ సాధన కమిటీ చైర్మన్ వకీల్ గంగారెడ్డి, టీఆర్ ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మైదం రాజన్న, శ్రీనివాస్, కార్యకర్తలు తరలివెళ్లారు. ప్రతీ గ్రామం నుంచి బస్సులలో రైతులు, ప్రజలు, మహిళలు, టీఆర్‌ఎస్ నాయకులు సీఎం సభకు తరలివెళ్లారు.

సిరికొండ నుంచి..

సిరికొండ : గురువారం జరిగిన శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకం శంకుస్థాపన కార్యక్రమానికి సిరికొండ మండలం నుండి టీఆర్‌ఎస్ కార్యకర్తలు, మహిల సంఘాల కార్యకర్తలు బారీ తరలివెళ్లారు. మండలం నుండి గ్రామానికో ఆర్టీ బస్సు ను ఏర్పాటు చేయడంతో టీఆర్‌ఎస్ కార్యకర్తలతో పాటు రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తరలివెళ్లారు.

జాతీయ రహదారిపై
పోలీసుల భద్రత

డిచ్‌పల్లి: సీఎం కేసీఆర్ పర్యటనను పురస్కరించుకొని పోచంపాడ్ బహిరంగ సభను ముగించుకొని రోడ్డు మార్గం గుండా వెళ్తున్న విషయాన్ని తెలుసుకొని సీపీ కార్తికేయ ఆదేశాల మేరకు డిచ్‌పల్లి సీఐ తిరుమతి, ఎస్సై నరేందర్‌రెడ్డి, నిజామాబాద్ నాల్గో టౌన్ ఎస్సై మధు భారీ భద్రత ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. జాతీయ రహదారిపై ఎలాంటి వాహనాలు రహదారికి ఇరు వైపులా నిలుపకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. వంతెనలు, కల్వర్టుల వద్ద రోడ్డు మాప్ పోలీసులతో కాపలా ఉంచారు.



జాతీయ రహదారిపై పోలీసుల భద్రత

పాల్దాలో నులి పురుగుల నిర్మూలన మందుల పంపిణీ

నిజామాబాద్ రూరల్: మండలంలోని పాల్దా ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు, విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులను రెండో ఏఎన్‌ఎం పంపిణీ చేశారు. గురువారం ఉదయం అంగన్‌వాడీ పిల్లలకు, పాఠశాలలోని విద్యార్థులకు ఏఎన్‌ఎం, ఆశ వలంటీర్లు పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్‌ఎం, ఆశ వాలంటీర్లు పాల్గొన్నారు.

.. పిల్లలకు యూనిఫారాలు పంపిణీ

నిజామాబాద్ రూరల్: మండలంలోని పాల్దా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు యూనిపారాంలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పంపిణీ చేశారు. గురువారం పాఠవాలలో విద్యార్థులకు యూనిఫారాంలు పంపిణీ చేశారు.

జక్రాన్‌పల్లిలో మంత్రి మహేందర్‌రెడ్డికి స్వాగతం

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లిలో రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డికి గురువారం టీఆర్‌ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. పోచంపాడ్‌లో సీఎం కేసీఆర్ సభకు హాజరయేందుకు మంత్రి వెళుతుండగా జక్రాన్‌పల్లి వద్ద జడ్పీటీసీ తనూజరెడ్డి, టీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్యకర్తలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. జక్రాన్‌పల్లి మండలంలో ఉన్న సమస్య లు పరిష్కరించాలని మంత్రి మహేందర్‌రెడ్డి దృష్టికి జడ్పీటీసీ తనూజరెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డిలు తీసుకెళ్లారు.

‘తెలంగాణ విశ్వ విద్యాలయం ఊసెత్తని సీఎం’

డిచ్‌పల్లి: జిల్లాకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం కోసం వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఊసే ఎత్తకపోవడంపై విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు జరిగి మూడేళ్లు గడిచినా ఇంతవరకు వంద కోట్ల నిధులు కేటాయించకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని కొందరు విద్యార్థి సంఘ నాయకులు బాహటంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ విశ్వవిద్యాలయానికి వంద కోట్ల నిధులు కేటాయించి అన్ని కోర్సులకు రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలని కోరుతున్నారు.

టీడీపీ మోపాల్ మండల అధ్యక్షుడిగా భూమయ్య

మోపాల్: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా చిన్నోళ్ల అదరంగి భూమయ్యను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు అరికెల నర్సారెడ్డి గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. తనను మండల అధ్యక్షుడిగా నియమించినందుకు భూమయ్య అరికెల నర్సారెడ్డికి, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మండలంలో బలోపేతం చేయడానికి తాను శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

కొటాల్‌పల్లిలో ఘనంగా తీజ్ పండుగ

సిరికొండ: గిరిజనులు సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే తీజ్ పండుగను గురువారం కొటాల్‌పల్లిలో ఘనంగా జరుపుకున్నారు. గోదుమ బుట్ట(బతుకమ్మ)లను పెళ్లికాని యువతులతో పాటు మహిళలు సైతం నెత్తిన ఎత్తుకుని పాటలు పాడుతూ నిమజ్జనానికి తరలించారు. యువకులు, పెద్దలు కోలాటాలు ఆడుతూ మహిళలకు తోడుగా చెరువు వద్దకి వెళ్లి నిమజ్జనం చేశారు. తీజ్ సంబరాలు గిరిజనులు ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు.

ముత్తకుంటలో ఉచిత యోగా శిబిరం

నిజామాబాద్ రూరల్: మండలంలోని ముత్తకుంట గ్రామంలో ఉచిత యోగా శిబిరం ప్రారంభించారు. గురువారం ఉదయం సర్పంచ్ ఉచిత యోగా శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. పతంజలి యోగా పీట్ వారి ఆధ్వర్యంలో గ్రామస్థులకు ఐదు రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 5 నుంచి 7 గంటల పాటు గ్రామస్థులకు యోగాలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో తరగతుల బహిష్కరణ

ధర్పల్లి: ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కన్వీనర్ అనీల్ మాట్లాడుతూ విద్యార్థుల సమాధులపై తెలంగాణ వచ్చిందని ప్రస్తుతం తెలంగాణలో విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, ఇంటర్మీడియెట్‌లో చేరేవారికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించాలని, మౌళిక సదుపాయాలు కల్పించాలనే డిమాండ్ చేస్తూ తరగతులను బహిష్కరించారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మండల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తరగతులను బహిష్కరిస్తున్న ఏబీవీపీ విద్యార్థులు

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

బోధన్‌రూరల్: ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గురువారం తహసీల్ కార్యాలయం ఎదుట డీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయరామరాజు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న పింఛన్ విద్రోహ దినంగా పాటించాలన్నారు. ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జీలు ధరించాలన్నారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ, ఉపాధ్యాయులు నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే అక్టోబరులో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. డీటీఎఫ్ కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

వ్యవసాయానికి 9గంటల విద్యుత్ అందిస్తున్నాం



బాల్‌చందర్,
ట్రాన్స్‌కో ఏఈ, రెంజల్

ఆంధ్రజ్యోతి: వ్యవసాయ రంగానికి ఎన్ని గంటల కరెంటును సరఫరా చేస్తున్నారు?
ఏఈ: మండలంలో వ్యవసాయ రంగానికి 9గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం. విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం.
ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం మండలంలో విద్యుత్ బకాయిలు ఏ మేరకు ఉన్నాయి?
ఏఈ: మండలంలో విద్యుత్ బకాయిలు సుమారు 10కోట్ల మేరకు ఉన్నాయి. అందులో 30శాతం వరకు గ్రామ పంచాయతీలకు చెందిన ఉండగా 15శాతం వ్యవసాయ బోరుబావులవి ఉన్నాయి. మిగతావి గృహ నిర్మాణాలు, వ్యాపార సంస్థల బకాయిలు ఉన్నాయి.
ఆంధ్రజ్యోతి: 420/11కేవీ ఎప్పటి వరకు పనులు పూర్తవుతాయి?
ఏఈ: 420/11కేవీ పనులు ప్రస్తుతం ప్రారంభమయ్యాయి. మరో ఆరు నెలల్లో పనులు పూర్తయ్యే ఆస్కారం ఉంటుంది.
-రెంజల్

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

బోధన్‌రూరల్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బోధన్ మండలంలోని ఆచన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో గురువారం బోధన్ ఎంపీడీవో మల్లారెడ్డి నులిపురుగు నివారణ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మల్లారెడ్డి మాట్లాడుతూ నులిపురుగు మాత్రల గురించి విద్యార్థులు, తల్లి దండ్రులు ఎలాంటి అపోహలు చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరభద్రరావు, ఎంపీటీసీ సురేందర్‌గౌడ్, ఎంఈవో శాంతకుమారి, సాలూర పీహెచ్‌సీ సూపర్‌వైజర్ కరిపెరవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎంలు జ్యోతి, సావిత్రి, ఆశవర్కర్లు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను వేస్తున్న దృశ్యం

ఎడపల్లిలో...

ఎడపల్లి: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నులిపురుగుల నివారణ మాత్రలను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యురాలు మాల్విని, హెచ్‌ఈవో రాములు, ఎంఈవో సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు శంకర్, సాయిలు, సాయన్న, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నవీపేటలో..

నవీపేట: మండలంలోని వివిధ గ్రామాల్లోని గురువారం పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఒకటి నుంచి 19సంవత్సరాలు గల విద్యార్థులకు నులి పురుగుల నివారణపై ఆల్బెండాజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ప్రమీదా, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మానవతాసదన్ విద్యార్థుల వద్దకు తహసీల్దార్

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలోని విజయసాయి ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న మానవతాసదన్ విద్యార్థుల వద్దకు గురువారం తహసీల్దార్ గంగాధర్ వెళ్లారు. జిల్లా కలెక్టర్ యోగితారాణా దత్తత విద్యార్థులు కావడంతో వారి చదువుతీరు, ఇతర వసతుల కల్పనపై వారిని అడిగితెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ కృష్ణమోహన్‌తో మాట్లాడారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి సారూ..

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 23వ వార్డుకు చెందిన యువకులు మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. పట్టణంలో దోమల బెడద అధికమైందని వెంటనే దోమల నివారణకుచర్యలుతీసుకోవాలని, పట్టణంలోని డ్రైనేజీలను శుభ్రం చేయించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలన్నారు. కె.శివ, లింగేష్, రాజు, సతీష్, గంగాధర్, శివప్రసాద్, రాము పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభ

రుద్రూరు: మండలంలోని అంబం(ఆర్)గ్రామంలో గురువారం రెవెన్యూ అధికారులు రైతులకు స్థానిక గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ డేవిడ్‌బర్నాబాస్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో భూవివరాల శుద్ధికరణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని దీని ద్వారా రైతులు తమ పట్టా, పహానీలలో పేర్లు, భూమి తక్కువ, ఎక్కువలు ఎంటే సరి చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని భూవివరాలు తెలుపాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ. సంధ్య, స్థానిక సర్పంచ్ ఇందూరినాగమణి, వీఆర్వో శ్రీనివాస్, యువరైతులు కుర్లెపుగంగాధర్, కట్టపోశెట్టి, శానంభీంరావు తదితరులు పాల్గొన్నారు.

మేక గుండెతో ప్రయోగాత్మకంగా విద్యార్థులకు బోధన

ఎడపల్లి: మండలంలోని జానకంపేట ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులకు జీవశాస్త్ర ఉపాధ్యాయుడు అనిల్‌కుమార్ మేకగుండెతో రక్తప్రసరణ అనే అంశంపై పాఠాన్ని బోధించారు. మేక గుండెను బల్లపై ఉంచి దానిద్వారా రక్తప్రసరణ, పదార్థ రవాణా వ్యవస్థ మానవుడి శరీరంలో ఉండే గుండె ఎలా పని చేస్తుంది, రక్తాన్ని శరీరం నుంచి సేకరించి ఊపిరితిత్తుల ద్వారా శుభ్రపరిచి తిరిగి రక్తాన్ని మానవ శరీర అవయాలకు పంపే రవాణా వ్యవస్థ అనే అంశంపై ఉపాధ్యాయుడు ప్రయోగాత్మకంగా విద్యార్థులకు బోధించాడు. ఆయన బోధన తీరును ఎంఈవో సత్యనారాయణ, పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానో పాధ్యాయులు సురేందర్ అభినందించారు.



మేక గుండె ద్వారా విద్యార్థులకు ప్రయోగాత్మకంగా బోధిస్తున్న దృశ్యం

'సింగూరు జలాలపై మంత్రి పోచారం మౌనం వీడాలి'

రుద్రూరు: సింగూరుజలాల విడుదలపై వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మౌనం వీడాలని జిల్లా సీపీఎం కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగూరు జలాలపై ప్రతిపక్ష పార్టీలు, రైతులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తుంటే మంత్రి ఎందుకు మౌనంగా ఉంటున్నారో చెప్పాలన్నారు. నిజాంసాగర్ ఆయకట్టు కింద ఉన్న రైతుల పంటలు ఎండిపోతుంటే రైతులపై మంత్రి కనికరం చూపకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే సింగూరు జలాలను నిజాంసాగర్‌కు మళ్లించి రైతుల పంటపొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి శివప్రసాద్, నామ్‌శంకర్, నామ్‌సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

'దళితులకు శ్మశానవాటిక స్థలం కేటాయించాలి'

వర్ని: మండలం శ్రీనగర్ గ్రామంలో గల దళిత కుటుంబాలకు శ్మశానవాటిక కోసం స్థలాన్ని కేటాయించాలని కేవీపీఎస్ మండల కన్వీనర్ అనిల్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం వర్నిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి ఇవ్వడం దేవుడెరుగని దళితులు చనిపోతే బొందపెట్టడానికి మూడు గజాలస్థలం కూడా లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు,. తక్షణమే దళిత కుటుంబాలకు శ్మశానవాటిక స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాజు, సాయిలు, సీఐటీయూ నాయకులు నన్నేసాబ్, తదితరులు పాల్గొన్నారు.

బస్సులు సభకు.. సమస్యలు ప్రయాణికులకు..



బస్సులు లేక వెలవెలబోతున్న బోధన్ బస్టాండ్

బోధన్‌టౌన్: ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరం.. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం.. సుఖవంతం అని ప్రకటనలతో ఊదరగొడుతున్న ఆర్టీసీ అధి కారులు బస్సులన్నింటినీ సీఎం సభకు తరలించడంతో ప్రయాణం ప్రశ్నార్థకమైంది. గురువారం బోధన్ ప్రయాణ ప్రాంగణం నిర్మానుష్యంగా మారింది. నిత్యం బస్సులు, ప్రయాణికులతో మరో వైపు ఎంతో సందడిగా కనిపించే ప్రయాణప్రాంగణం బస్సులు లేక వెలవెలబోయింది. ప్రయాణప్రాంగణం ప్రయాణికులతో కిటకిటలాడిన వారిని సురక్షితంగా గమ్యాన్ని చేర్చే ఆర్టీసీ బస్సులు కరువయ్యాయి. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సీఎం సభకు ఇతర ప్రైవేటు వాహనాలను తరలించకుండా ఆర్టీసీ బస్సులను తరలించడంపై ప్రయాణికులు ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కాగా నిజామాబాద్, బాన్సువాడ ప్రాంతాలకు బస్సులు లేకపోవడంతో ప్రైవేటు వాహనదారులు అధిక ధరలతో ప్రయాణికుల జేబులకు చిల్లు పెట్టారు. బోధన్-నిజామాబాద్‌కు పల్లెవెలుగు ఆర్డీనరి బస్సుకు 19రూపాయలు, ఎక్స్‌ప్రెస్‌కు 25రూపాయలు ఉండగా ప్రైవేటు వాహనదారులు మాత్రం 30రూపాయల చొప్పున వసూలు చేశారు. బస్సులేకపోవడంతో గత్యంతరం లేక ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించక తప్పలేదు. ఉదయం నుండి రాత్రివరకు ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రైవేటు వాహన దారులకు కాసులవర్షం కురిసినట్లయింది.

సీఎం సభకు భారీగా తరలిన టీఆర్ఎస్ శ్రేణులు

బోధన్: బోధన్ నుంచి ఎస్సారెస్పీ పునరుజ్జీవ బహిరంగ సభకు టీఆర్ఎస్ నేతలు భారీగా తరలివెళ్లారు. బోధన్ పట్టణంలో మ్మెల్యే స్వగృహం నుంచి ప్రత్యేక వాహనాలలో వందలాది మంది టీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ బహిరంగసభకు తరలివెళ్లారు. రుద్నూరు, ఎడపల్లి, రెంజల్, కోటగిరి, మండలాల నుంచి వందలాది బస్సులలో టీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంపల్లిఎల్లమయ్య, టీఆర్ఎస్ నాయకులు అబీద్ సోఫీ, బుద్దె రాజేశ్వర్, సాల్పూరషకీల్, శరత్‌రెడ్డి, పాలేవార్‌సాయినాథ్, గుమ్ముల అశోక్‌రెడ్డి, డబ్బు, ఎజాజ్, దీన్‌దయాల్, గంగాధర్, గ్రామ సర్పంచులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బోధన్ నుంచి తరలివెళ్తున్న టీఆర్ఎస్ నాయకులు

లెన్స్ స్టోరీ

రహదారులపై గోవుల సంచారాన్ని నివారించరూ..



రహదారిపై గోవుల సంచారం

బోధన్ పట్టణంలోని పలు రహదారులపై గోవుల సంచారం చేస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోవుల సంచారంతో వాహనదారులు, ప్రజలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రహదారులపై గోవుల సంచారాన్ని నివారించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. -బోధన్‌టౌన్

బోధన్‌లో కార్పొరేట్ విద్యాసంస్థల దిష్టిబొమ్మ దహనం

బోధన్: బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణ, శ్రీచైతన్య, బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నారాయణ జూనియర్ కళాశాలలో శ్రావ్య అనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడటంతో ఈ ధర్నా చేపట్టారు. గతంలో కూడా కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. వెంటనే కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలను ఆపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సంజయ్,జీవన్, ప్రశాంత్, నవీన్ పాల్గొన్నారు.

'విద్యార్థులపై అక్రమ కేసులు బనాయించడం తగదు'

కోటగిరి: విద్యార్థులపై అక్రమ కేసులు బనాయించడం తగదని ఏబీవీపీ డివిజన్ నాయకులు రుద్రశివ పేర్కొన్నారు. ఏబీవీపీ ఇచ్చిన కళాశాలల బంద్ పిలుపుకు కోటగిరి జూనియర్ కళాశాలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు శివ మాట్లాడుతూ హైదరాబాద్‌లో విద్యార్థులపై అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ఎంతో కీలకపాత్ర పోషించారని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఈఏబీవీపీ నాయకులు సాయికుమార్, నవీన్, నాగార్జున్, ప్రవీణ్, అరుణ్ పాల్గొన్నారు.

'యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు'

నిజామాబాద్ అర్బన్: నేటి యువత చేతుల్లోనే రేపటి భారతదేశ భవిష్యత్తు ఉందని లీడ్ ఇండియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంజిత్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో లీడ్ ఇండియా 2020 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దేశ భవిష్యత్తు తదితర అంశాలపై శిక్షణ నిర్వహించారు. అబ్దుల్ కలాం 2020లో దేశం ఎలా ఉండాలో కొన్ని కలలు కన్నాడని ఆ కలలను నిజం చేయాలంటే యువత సన్మార్గంలో నడిచి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థల ప్రతినిధి లక్ష్మణ్ గౌడ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభ పేరుతో విద్యాలయాల బంద్‌ను ఖండిస్తున్నాం

◆ సీపీఐ జిల్లా కార్యదర్శి భూమయ్య



మాట్లాడుతున్న కంజర భూమయ్య

పెద్దబజార్: కేసీఆర్ బహిరంగ సభ పేరుతో విద్యాలయాల బంద్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి కంజర భూమయ్య అన్నారు. గురువారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకు కేసీఆర్ వస్తున్న సందర్భంగా ప్రైవేటు విద్యా సంస్థల వారు విద్యా సంస్థలు బంద్ చేయడం విరుద్ధంగా ఉందన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల జన్మదినాలను విద్యా సంస్థల అధిపతులు పెద్దఎత్తున జరిపిన సందర్భాలు ఉన్నవి. కాని ఈ ప్రభుత్వం మాది అనే అహంకారంతో విద్యా సంస్థలను బెదిరించి బంద్‌లు చేయించడం బహిరంగ సభకు విద్యార్థులను, బస్సులను కదిలించాలని హుకుం జారీ చేయడంతో నేడు ప్రైవేటు విద్యా సంస్థలు బంద్ విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వల్ల జిల్లా ప్రజలకు కొంత మేళు జరుగుతుందన్నారు. శ్రీరాంసాగర్ ముంపు బాధితులకు నష్టం ఆంధ్ర పాలకులు నష్టం చేస్తే తెలంగాణ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. రైతులు భరించని ఇప్పటికే భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. జిల్లాకు గుండెకాయ లాంటి నిజాంసాగర్ ప్రాజెక్ట్‌కు సింగూర్ నుంచి నీళ్ల ఇవ్వడానికి ససేమిర అంటున్నారన్నారు. జిల్లా అభివృద్ధికి నిలయమైన బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, సారంగపూర్ ఫ్యాక్టరీలను తెరిపించాలన్న ధ్యాస లేదన్నారు. గ్రామాల ద్వారా గ్రూపుల వారిని బెదిరిస్తూ బహిరంగ సభకు రాకపోతే లోన్‌లు ఇవ్వమంటూ బెదిరిస్తున్నారని, విద్యా సంస్థల వారిని బెదిరించి సభలు పెట్టడం ఇలాంటి బహిరంగ సభల పెట్టి విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం వీటికి సహకరిస్తున్న విద్యా సంస్థ చర్యలను ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్, జిల్లా నాయకులు ఓమయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తున్న మోదీ సర్కార్

◆ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ


మాట్లాడుతున్న యెండల

పెద్దబజార్: పేదలకు సంక్షేమ పథకాలు, అదే విధంగా ప్రధాని నరేంద్రమోదీ సర్కార్ కృషి చేస్తుందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం నగరంలోని లక్ష్మీకల్యాణ మండపంలో నాల్గో జోన్ కార్యవర్గ సమావేశంలో జోనల్ అధ్యక్షుడు నాగొల్ల లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఎన్‌డీఏ సర్కార్ అధికారంలోకి రాగానే మొట్ట మొదటి జన్‌ధన్ పథకాన్ని ప్రారంభించి ఉచితంగా బ్యాంక్ ఖాతాలను తెరిచామన్నారు. రూ.12లతో పేదలకు ఇన్సూరెన్స్, రూ.330లతో సాధారణ బీమాను అందించడం జరిగిందన్నారు. దేశంలో నల్లధనాన్ని వెలికితీయడానికి అభివృద్ధి కోసం పెద్ద నోట్లను రద్దు చేయడం జరిగిందన్నారు. ఒకేదేశం ఒకే పన్ను విధానం ఉండాలని జీఎస్‌టీని అమలు చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉపాధిని కల్పిస్తున్నారని అన్నారు. పొరుగుదేశం ఆగడాలను అరికట్టేందుకు సర్జికల్ దాడులు నిర్వహించిన ఘనత ప్రధాని మోదీదన్నారు. అంతేకాకుండా ప్రవాస భారతీయులు తలెత్తుకునే విధంగా ఆయా దేశాలతో మోదీ ప్రభుత్వం దౌత్యం నిర్వహిస్తుందన్నారు. స్థానిక సంస్థలను ఆ గ్రామ పంచాయతీ మున్సిపాలిటీలను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్రానికి నిధులను అందిస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజనం పథకం, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 6 కిలోల బియ్యం పథకం కేంద్రంలోని బీజేపీ సర్కారేదేనన్నారు. బీడీ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసింది బీజేపీ సర్కార్ దేనన్నారు. బీడీ కార్మికులు ఇండ్లు కట్టుకుంటే రూ.1.50 లక్షలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, బాల్‌రాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్య నారాయణగుప్త, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు న్యాలం రాజు, నగర అధ్యక్షుడు యెండల సుధాకర్, సుగుణ, జోన్ కార్యదర్శి దొంతులరవి, జశ్వంత్, నాల్గో జోన్ కార్యకర్తలు శివప్రసాద్ పాల్గొన్నారు.

'సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి'

నిజామాబాద్ అర్బన్: 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియమించబడిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ల కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో టీపీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్, డీటీఎఫ్, ఎస్సీ, ఎస్టీ, ఎస్టీయూఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్, డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.సత్యానందంలు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో సెప్టెంబర్ 1 2004 తర్వాత నియమించిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కాంట్రిబ్యూటరి పెన్షన్ పథకం అమలు చేయడం వల్ల ఈ మధ్య కొంతమంది మధ్యలో రిటైర్ అయ్యారని, కొంతమంది చనిపోయారన్నారు. వీరికి పెన్షనరి బెనిఫిట్స్ స్వల్ప మొత్తంలో అందాయన్నారు. పెన్షన్ నెలకు రెండు వేలే అందుతున్నాయని పాత పెన్షన్ వర్తింపచేస్తే కనీసం రూ. 10వేలకు తగ్గకుండా పెన్షన్ వచ్చేదని సీపీఎస్ విధానం వల్లే అవి అందడం లేవన్నారు. పెన్షన్ పొందడం ఉద్యోగి హక్కు అని సుప్రీంకోర్టు 1982లో తీర్పు ఇచ్చిందని కావునా సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలన్నారు. ఈ సందర్భంగా నగర దక్షిణ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయరామరాజు, యూటీఎఫ్ నాయకులు బాలరాజు, గంగాధర్, భిక్షపతి, లింబగిరి పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ఆడ పిల్లలను రక్షించడంతోనే సమాజాభివృద్ధి

◆ డాక్టర్ కవితారెడ్డి

ఇందూరు: ఆడపిల్లలను రక్షించడం ద్వారానే సమాజ అభివృద్ధి చెందుతుందని లోకల్ కాంప్లెక్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ కవితారెడ్డి అన్నారు. గురువారం నగరంలోని బాల సదన్ ఐసీపీఎస్ ఆధ్వర్యంలో బాలిక రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కవితారెడ్డి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు బాలికల సంఖ్య తగ్గుముఖం పడుతుందన్నారు. 0-6 సంవత్సరాల వయస్సు మధ్యగలవారు సగటున వెయ్యిమంది మగ పిల్లలు ఉండగా, బాలికలు సంఖ్యమాత్రం 945కే పరిమితం అవుతుందన్నారు. సంక్షేమాధికారిణి స్రవంతి మాట్లాడుతూ బాలికల విద్యా వారి ప్రాధాన్యతను పెంచడానికి రాఖీలు తయారు చేయించి బాలిక రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులకు చిన్నారులచే రాఖీలు కట్టిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తారాచంద్‌నాయక్, డీసీపీవో చైతన్య కుమార్, అర్బన్ డీసీపీవో డెబోర, సభ్యులు నరసింహా, జ్యోతి, మెడికల్ ఆఫీసర్ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలివెళ్లిన టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

◆ డివిజన్ల నుంచి జన సమీకరణ

ఇందూరు: పోచంపాడ్‌లో జరిగే శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకం ప్రారంభ అనంతరం జరిగే సీఎం బహిరంగ సభకు జిల్లా కేంద్రం నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. గురువారం నగర శివారులోని అర్బన్ కార్యాలయం నుంచి బస్సులు, సుమోలలో, స్కూల్ బస్సుల్లో జనాలు పోచంపాడ్‌కు తరలివెళ్లారు. అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త నేతృత్వంలో నగరంలోని పలు డివిజన్ల కార్పొరేటర్లు ఆయా డివిజన్ల పరిధిలోని జనాన్ని బస్సుల్లో తీసుకవెళ్లారు. టీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రైవేటు వాహనాలు సుమోలు, కార్లలో సీఎం సభకు వెళ్లారు.



కార్పొరేట్ విద్యాసంస్థల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

కార్పొరేట్ విద్యాసంస్థల దిష్టిబొమ్మ దహనం

నిజామాబాద్ అర్బన్: విద్యార్థులపై మానసికంగా ఒత్తిడికి గురిచేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల వైఖరికి నిరసనగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కార్పొరేట్ విద్యాసంస్థల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు అనిల్, పెద్ది సూరి మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలో విద్యార్థులపై రోజురోజుకి ఒత్తిళ్ల పెరుగుతున్నాయన్నారు. ర్యాంకుల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అందువల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు అమ్ముడుపోయి వాటిపై చర్యలకు జంకుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, నిశాంత్, సిరాజ్, సుమన్, కిరణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

'అమరవీరుల స్ఫూర్తి యాత్రను విజయవంతం చేయాలి'

నిజామాబాద్ అర్బన్: శుక్ర, శనివారాల్లో జిల్లాలో జరిగే తెలంగాణ అమరవీరుల స్ఫూర్తియాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక జిల్లా అధ్యక్షుడు లాల్‌సింగ్ రమావత్ పిలుపునిచ్చారు. గురువారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అమరవీరుల స్ఫూర్తియాత్రకు టీవీయూవీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. కామారెడ్డి జిల్లాలో బస్వాపూర్‌లో యాత్ర ప్రారంభమై నిజామాబాద్‌లో బహిరంగ సభ కలెక్టరేట్ గ్రౌండ్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని విద్యార్థి, మేధావులు పెద్దఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి జైత్రాం, పీర్‌సింగ్, ముత్యం, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ

నిజామాబాద్ అర్బన్: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నగరంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు గురువారం నులి పురుగుల నిర్మూలన మాత్రలను పంపిణీ చేశారు. నగరంలోని బర్కత్‌పురా ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కృపాల్ సింగ్, తదితరులు విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. నగరంలోని శంకర్‌భవన్ పాఠశాలలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారాం రాథోడ్ విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు.

ఏబీవీపీ కళాశాలల బంద్ సక్సెస్

నిజామాబాద్ అర్బన్: ఏబీవీపీ కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా పోలీసుల లాఠీచార్జికి వ్యతిరేకంగా గురువారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన కళాశాలల బంద్ విజయవంతమైంది. నగరంలో పాలిటెక్నిక్ కళాశాల, ఉమెన్స్ కళాశాల, ఇతర కళాశాలల తరగతులను బహిష్కరించి విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఏ.రాకేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడిలో పోలీసులు విద్యార్థులపై విచక్షణ రహితంగా లాఠీచార్జి చేయడం దారుణమన్నారు. విద్యార్థులపై, ఏబీవీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నా రన్నారు. నగరంలో కళాశాలలు స్వచ్ఛందంగానే బంద్ పాటించారు. ఈ కార్యక్రమంలో నగర సంఘటన మంత్రి పండరి, నాయకులు రంజిత్, ప్రవీణ్, మల్లికార్జున్, సాయికిరణ్, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు